నేటి దినపత్రిక
సూర్య
17 వ వసంతంలోకి
వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా
బుధవారం 20 డిసెంబర్ 2023 : పేజీలు 11

# అప్పులు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దొందూ దొందే

**- డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి**



**వేంపల్లె మేజర్ న్యూస్:** అప్పులు చేయడంలో కేంద్రంలోని మోడీ ప్రభుత్వం, రాష్ట్రంలోని జగన్ ప్రభుత్వం దొందూ దొందేనని ఏపిసిసి మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. మోడీ ప్రభుత్వం దేశాన్ని అప్పుల భారత్ చేసిందన్నారు. నెహ్రూ మొదలుకొని మన్మోహన్ సింగ్ వరకు 13 మంది ప్రధానుల కాలంలో చేసిన అప్పు రూ.46 లక్షల కోట్లు, గడిచిన 9 ఏళ్ల మోడీ ప్రభుత్వంలో చేసిన అదనపు అప్పు రూ.115 లక్షల కోట్లు అన్నారు. అలాగే నీలం సంజీవరెడ్డి మొదలుకొని కిరణ్ కుమార్ రెడ్డి వరకు 16 మంది ముఖ్యమంత్రుల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం చేసిన

మిగతా 2లో

# 26 నుంచి ఆడుదాం ఆంధ్ర

**-అసైన్మెంట్ భూముల ఈకేవైసీ పై 23లోగా నివేదిక పంపాలి**

**-తప్పులు లేని ఓటర్ జాబితా రూపొందించడమే లక్ష్యం కావాలి**

**-జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్**



**అన్నమయ్య బ్యూరో,మేజర్ న్యూస్:** ఈనెల 26 నుంచి జిల్లాలో మొదలుకానున్న ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను విజయవంతం చేయడానికి అధికారులందరూ బాధ్యతగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం రాయచోటి కలెక్టరేట్ నుంచి ఆడుదాం ఆంధ్ర రెవెన్యూ ఎలక్షన్ అంశాలపై ఎంపీడీవోలు తాసిల్దార్లు ఆర్డీవోలతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం నిర్వహణకు రిజిస్ట్రేషన్ బాగా చేశారు. ఇందులో మహిళలకు ప్రాధాన్యతనిచ్చి వారి రిజిస్ట్రేషన్ మరింతగా చేయాలని సూచించారు. ఆడుదాం ఆంధ్రా పోటీలను కబడ్డీ, కోకో, షటిల్, వాలీబాల్, క్రికెట్‌లాంటి 5 అంశాలలో ఉత్సాహపరితంగా నిర్వహించాలన్నారు. క్రీడలవల్ల శారీరక దృఢత్వం వస్తుంది. అందరికీ ఆరోగ్యంపై అవగాహన కల్పించేందుకే ప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర క్రీడలను నిర్వహిస్తోందన్నారు. ఈనెల 20 బుధవారం నాటికి ఆయా అంశాలలో టీం ఫార్మేషన్ను పూర్తి చేయాలన్నారు. ప్రతి సచివాలయం పరిధిలో క్రీడలు నిర్వహించేందుకు ఒక మైదానం ఉండాలి. మైదానం ఏర్పాటులో పంచాయతీ సెక్రెటరీ, ఎంపీడీవో బాధ్యత తీసుకోవాలి. ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాలపై విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని సూచించారు. రెవిన్యూ అంశంలో భాగంగా అసైన్మెంట్ ల్యాండ్ రి వెరిఫికేషన్ లో ఎట్టి పరిస్థితుల్లో తప్పులు ఉండరాదు. ఈ అంశంలో ఈనెల 23 లోపు అన్ని మండలాల నుంచి నివేదిక పంపాలని సూచించారు. ఈసందర్భంగా విలేజ్‌సర్వీస్ ఇనామ్, డిజిటల్ సిగ్నేచర్ అంశాలపై సమీక్షించారు. ఎలక్షన్స్ కు సంబంధించి ఓటర్ జాబితా అంశంలో భాగంగా

మిగతా 2లో

# నెరవేరనున్న నగర ప్రజల చిరకాల స్వప్నం



**-డిప్యూటీ సిఎం అంజాద్ బాషా**

**-నగర మేయర్, కమీషనర్‌లతో కలిసి**

**రూ.20 కోట్లతో బ్రిడ్జి నిర్మాణానికి భూమి పూజ**

కడప, మేజర్‌న్యూస్: బుగ్గ వంకపై పెడెస్ట్రైన్ బ్రిడ్జ్ నిర్మాణంతో నగర ప్రజల చిరకాల స్వప్నం నెరవేరునుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషా ఆనందం వ్యక్తం చేశారు.మంగళవారం రవీంద్ర నగర్ లోని బుగ్గ వంక నది పైన పెడెస్ట్రైన్ బ్రిడ్జి నిర్మాణానికి ఎమ్మెల్సీ రామచంద్రా రెడ్డి,నగర మేయర్ సురేష్ బాబు,నగర కమిషన్ ప్రవీణ్ చంద్‌లతో కలిసి ఉపముఖ్యమంత్రి అంజాద్ బాషా భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి అంజాద్ బాషా మాట్లాడుతూ ఎన్నోఏళ్లుగా నగర ప్రజలు ఎదురు చూస్తున్న బుగ్గవంక నదిపై రూ.20 కోట్లతో రెండు బ్రిడ్జిల నిర్మాణానికి శంకుస్థాపన చేయడం సంతోషంగా ఉందన్నారు. వరదలు వచ్చిన ప్రతిసారీ రవీంద్రనగర్, నాగరాజు పేట ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యేవారని ఈ పరిస్థితిని గమనించి దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి బుగ్గ వంక నది పరివాహ ప్రాంతానికి రక్షణ గోడలురోడ్లు అభివృద్ధికి శ్రీకారం చుట్టారన్నారు. ఆయన తదనంతరం మన జిల్లా ముద్దుబిడ్డ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తర్వాత బుగ్గ వంక నదికి రక్షణ గోడలు నిర్మాణం కోసం రూ.56 కోట్లు వెచ్చించి పనులు పూర్తి చేయడం నిజంగా నగర ప్రజలకు వరమన్నారు. బగ్గవంకకు రక్షణ గోడలు నిర్మించడంతో పరివాహక లోతట్టు ప్రాంతాల ప్రజలు భవిష్యత్తులో నిశ్చింతగా ఉండొచ్చని పేర్కొన్నారు. అలాగే బుగ్గ వంకకు ఇరువైపులా 40 ఫీట్ రోడ్డును రూ.15 కోట్లతో పనులు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. అలాగే జిల్లాలో ప్రజలకు పెద్ద నగరాలకు వెళ్లకుండా ఎలాంటి అనారోగ్యం వచ్చిన మన జిల్లా కేంద్రం కడపలో రిమ్స్ లో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటు చేసుకోవడం జరుగుతోందన్నరు. అలాగే ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల ద్వారా ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరిందని, కడప నగరంలోనే 25 వేల మందికి ఇళ్ల పట్టాలు ఇచ్చామన్నారు అలాగే నగర అభివృద్ధికి రూ.2150 కోట్లతో పలు అభివృద్ధిపనులు చేపడుతున్నామని ఇందులో కూడళ్ళు, రహదారులు, డ్రైన్ల వేగవంతంగా పనులు నడుస్తున్నాయన్నాయని.. ఇందుకు ప్రజలు సహకరించాలని కోరారు. రానున్న కాలంలో కడప నగరాన్ని మరింత అభివృద్ధి బాటలో నడిపిస్తామని ప్రజలందరూ తమకు సహాయ సహకారాలు అందించాలని కోరారు. నగర మేయర్ సురేష్ బాబు మాట్లాడుతూ బుగ్గ వంక పరివాహక ప్రాంతాల్లో నివసిస్తున్న నగర ప్రజలు చాలా ఏళ్లుగా వరదలతో చాలా ఇబ్బందులకు గురయ్యారని

మిగతా 2లో



## వంట వార్పుతో నిరసన తెలిపిన అంగన్వాడి వర్కర్లు, హెల్పర్లు

వివరాలు 3లో

## లంకమల అభయారణ్యంలో కేంద్ర శాస్త్రవేత్తల పర్యటన



వివరాలు 4లో



## పులివెందుల కోర్టులో సిబిఐ అధికారులు

సూర్య
www.suryaa.com
బుధవారం
20 డిసెంబర్ 2023

## ఎంఫోర్స్మెంట్ బ్యూరో పోలీసులు ఓఎస్డికి వినతిపత్రం

-సీఐ రామాంజనేయులు



**పులివెందుల మేజర్ న్యూస్:** పులివెందుల పట్టణంలోని అంబక పల్లె రోడ్డు గ్రామీణ బ్యాంకు సమీపంలో ఉన్న స్పెషల్ ఎంఫోర్స్మెంట్ బ్యూరో పోలీస్ స్టేషన్ ను ఇంటి యజమానులు ఖాళీ చేయాలని పలుమార్లు తెలియజేశారని మంగళవారం ఓ ఎస్ డి కార్యాలయంలో స్పెషల్ ఎంఫర్స్మెంటు సీఐ రామాంజనేయులు, ఎస్సై కళ్యాణ్ ఓఎస్ డి అనిల్ కుమార్ రెడ్డిని కలసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా స్పెషల్ ఎంఫర్స్మెంట్ బ్యూరో స్టేషన్ కు అద్దె చెల్లిస్తున్నప్పటికీ అగ్రిమెంట్ ప్రకారం కాల పరిమితి అయిపోవడంతో పదేపదే ఇంటి యజమానులు ఖాళీ చేయాలని చెప్తున్నారని ఆయనకు వివరించారు. పాత బిల్డింగు కావడంతో స్లాబ్ పెచ్చులు కింద పడుతున్నాయని ఆయనకు వివరించారు. సరైన సౌకర్యాలు కూడా లేవని అయినా కూడా ఎక్కడ ఖాళీ అద్దె భవనాలు దొరకపోవడంతో అలానే వారికి నచ్చజెప్పుకుంటూ వస్తున్నామని ఆయనకు వివరించారు. ఇందుకు స్పందించిన ఓ ఎస్ డి అనిల్ కుమార్ రెడ్డి జనవరిలో కొన్ని ఆఫీసులు ఖాళీ అవుతాయి అప్పుడు అక్కడికి వెళ్లేందుకు మీకు అనుమతి ఇస్తామని ఆయనకు తెలిపారు.

## శ్రీసాయి హెచ్‌పి గ్యాస్ ఏజెన్సీ పట్టణ ప్రజలకు ప్రకటన



**పులివెందుల మేజర్ న్యూస్:**పులివెందుల పట్టణంలోని నారాయణ కాలేజీ సమీపంలో ఉన్న శ్రీ సాయి గ్యాస్ ఏజెన్సీ లో కనెక్షన్ ఉన్న వినియోగదారులు మాండేటరీ కి ప్రస్తుతం 250 చెల్లించాల్సిన అవసరం లేదని హెచ్పి గ్యాస్ ఏజెన్సీ యాజమాన్యం వెల్ల రాజ్యలక్ష్మి, ప్రవీణ్ లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పత్రికాముఖంగా సమాచారాన్ని తెలియజేస్తూ పులివెందుల పట్టణంలో 250 కట్టమని చేస్తున్నటువంటి ప్రచారానికి శ్రీ సాయి హెచ్పి గ్యాస్ ఏజెన్సీకి ఎటువంటి సంబంధము లేదు అని, గ్యాస్ ఏజెన్సీ యాజమాన్యం పట్టణ ప్రజలకు తెలియజేస్తూ, వినియోగదారులకు శ్రీ సాయి హెచ్ పి గ్యాస్ సరఫరా విషయాల్లో కానీ ఎటువంటి ఇబ్బందులు జరగబోవు అని 08568,280066 ఈ నెంబర్కు ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవచ్చని తెలిపారు .అదే విధంగా ప్రధానమంత్రి ఉజ్వల పథకం కింద మహిళలకు ఉచిత గ్యాస్ కనెక్షన్లను ఇవ్వడం జరుగుతుందన్నారు. మహిళల పేరు మీద ఈ ఉచిత గ్యాస్ కనెక్షన్లు పులివెందుల పట్టణంలోని నారాయణ కాలేజీ సమీపంలో ఉన్న శ్రీ సాయి గ్యాస్ ఏజెన్సీ వారు ఇవ్వడం జరుగుతుందని అన్నారు.. ఈ కార్యక్రమంలో మేనేజర్ గ్యాస్ ఏజెన్సీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పిట్టుగుంట ప్రాథమిక పాఠశాలలో టాలెంట్ టెస్ట్ సంబరాలకు ఏర్పాటు

**కాశినాయన, మేజర్ న్యూస్:** శ్రీ అవదూత కాశీనాయన మండలం పిట్టిగుంటప్రాథమిక పాఠశాల నందు తాలుక స్థాయి మ్యాథ్స్ టాలెంటి టెస్టు పరీక్షను 22-12-2023 వ తేది న శుక్రవారం నిర్వహించ బడును. ఈ పరీక్షకు ప్రస్తుతం 5 వ తరగతి చదువుతున్న విధ్యార్థులు అర్హులు. ప్రయివేట్ , ప్రభుత్వ విద్యార్థులు అందరూ అర్హులే. మొదటి బహుమతి 5000/- రెండవ బహుమతి 3000/- మూడవ బహుమతి 1500/- . అదేవిధంగా మండల స్థాయి లో 3వ, 2వ తరగతి విధ్యార్థులకు కూడా టాలెంట్ టెస్టు నిర్వహించ బడును. మొదటి బహుమతి 1000/- రెండవ బహుమూరి 500/- మూడద బపల మతి 250/-గా నిర్ణయించడం జరిగింది. విధ్యార్థిని, విద్యార్థులు పాల్గొని బహుచుతులు గెల్చుకోవాలని పాఠశాల ఉపాధ్యాయులు పేర్కోన్నారు. మీ పాఠశాల నుండి వస్తున్నట్లయితే .9398230067 కు తేలియజేయగలరు. ఈ విషయం' ను పాఠశాల ఉపాధ్యాయుడు రమణ రెడ్డి తెలిపారు

## నిరాశ్రయులకు దుప్పట్లు పంపిణీ

**కమలాపురం మేజర్ న్యూస్:**చలి తీవ్రత ఎక్కువవైన సందర్భంగా నిరాశ్రయులకు స్థానికులు మహమ్మద్ రఫీ, సలీం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుప్పట్లు పంపిణీ చేసిన కమలాపురం విలేకరులు, కమలాపురం నగరంలో దుకాణాల వద్ద, రైల్వే స్టేషన్, దర్గా, రోడ్లపైన యాచకులు అనాధలకు తిరిగి చలికి దుప్పట్లు పంచడం జరిగింది, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చలి ఎక్కువైనా సందర్భంగా రోడ్ల పైన వారు చలికి ఇబ్బంది పడకూడదు అనే ఒక ఉద్దేశంతో దుప్పట్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు, మానవత్వంతో దుప్పట్లు ఏర్పాటుచేసిన వారిని అభినందించారు..



## తూనికలు-కొలతల శాఖ వారి ఆధ్వర్యంలో బరువు యంత్రాలు పరిశీలన



**లక్కిరెడ్డిపల్లి మేజర్ న్యూస్:**తూనికలు-కొలతలు శాఖ వారి ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రమైన లక్కిరెడ్డిపల్లిలో ఇన్స్పెక్టర్లు నాగరాజు మరియు ఎమ్.వి రమేష్ కుమార్ రెడ్డి పర్యవేక్షణలో బరువు యంత్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లక్కిరెడ్డిపల్లి,రామాపురం, చక్రాయపేట మండలాలలోని వ్యాపారస్తులకు నోటీసులు అందజేసి బరువు యంత్రాల పరిశీలనకు హాజరు కావాలని తెలిపారు. బరువు యంత్రాలలో తూకాలు తేడాలు గమనించి పరిశీలించారు. ఎలక్ట్రానిక్ తూకాలలో ఉండే లోడ్ సెల్ ను గమనించి తూకాలు సరిగా ఉన్నాయా లేదా అని పరిశీలించారు. ప్రతి వ్యాపారి నిబంధనలను తప్పకుండా పాటించాలన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే వారు వారు చేసే వ్యాపార విలువను బట్టి 500 నుండి 25 వేల వరకు జరిమానాలు విధించడం జరుగుతుందని హెచ్చరించారు. నిర్ణీత కాలపరిమితి పూర్తయిన వెంటనే తిరిగి కాటాలకు అనుమతి తీసుకోవడం,తూకం రాళ్లకు ముద్రలు వేయించుకోవడం చేయాలన్నారు. నిర్ణీత గరిష్ట ధరలు కంటే ఎక్కువ విక్రయిస్తే చర్యలు తప్పవని వ్యాపారస్తులని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తూనికలు కొలతలు శాఖ ఇన్స్పెక్టర్లు నాగరాజు ఎంవి రమేష్ కుమార్ రెడ్డి మరియు సిబ్బంది వ్యాపారస్తులు పాల్గొన్నారు.

## అప్పులు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దొందూ దొందే

**(మొదటి పేజీ తరువాయి)** అప్పు రూ. లక్ష కోట్లు, 2014-19 ఏళ్ల కాలంలో చంద్ర బాబు ప్రభుత్వం రూ. 1.50 లక్షల కోట్లు అదనపు అప్పు చేసిందన్నారు. 2019 నుంచి ప్రస్తుతం వరకు జగన్ ప్రభుత్వం రూ. 7.67 లక్షల కోట్లు అప్పు చేసినట్లు తులసిరెడ్డి వెల్లడించారు. ఈ కార్యక్రమం లో సుబ్రమణ్యం, రామకృష్ణ, చెన్నకేశవ, నరసింహారెడ్డి, ఉత్తన్న, బద్రీ, రాఘవయ్య, గంగిరెడ్డి తదితర కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

## 26 నుంచి ఆడుదాం ఆంధ్ర

**(మొదటి పేజీ తరువాయి)** పీఎస్ఈ, డిఎస్ఈలో వందశాతం ఫారం 7 జనరేట్ చేయాలన్నారు. డబుల్ ఎంట్రీలు ఉండకుండా చూసే బాధ్యత తాసిల్దార్లు, ఆర్డీవోలపై ఉందన్నారు. క్లస్టర్ వారీగా ఫారం 7, ఫారం 8 మరియు సాంకేతిక సమస్యతో పెండింగ్ ఉన్నవాటిపై బిఎల్ఓలతో తహసీల్దార్లు నేడు సమావేశం నిర్వహించి వెంటనే పరిష్కరించాలన్నారు. అనంతరం వివిధ అంశాలలో తగుసూచనలు జారీ చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్సో జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్, డిఆర్ఓ సత్యనారాయణ, జిల్లా స్పోర్ట్స్ అధికారి చంద్రశేఖర్ పాల్గొన్నారు.





## నెరవేరనున్న నగర ప్రజల చిరకాల స్వప్నం

**(మొదటి పేజీ తరువాయి)**వాటన్నిటికీ శాశ్వత పరిష్కారం చూపుతూ.. నేడు బుగ్గ వంక పెడస్టల్ బ్రిడ్జికి శంకుస్థాపన చేయడం ఆనందంగా ఉందన్నారు. 2004లో దివంగత నేత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి రూ. 70 కోట్లతో బుగ్గ వంక రక్షణ గోడలకు అనుమతి మంజూరు చేసి 85% పనులు పూర్తి చేశారన్నారు. కడప నగరాన్ని ఒక ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చేయాలని నగర ప్రజలకు మౌలిక వస్తువులు కల్పించాలని నగర సుందరీకరణలో భాగంగా వేల కోట్లు వెచ్చించి అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రజలు ప్రభుత్వ అధికారుల చుట్టూ ఆఫీసులు చుట్టూ తిడకుండా సచివాల వ్యవస్థ ద్వారా ఇళ్ల పట్టాలు, రేషన్ కార్డులు, ఇతర సంక్షేమ పథకాలు.. ప్రతి ఒక్కటి ప్రజల ఇంటి వద్దకు చేర్చామన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని ఇందుకు జిల్లా ప్రజలు సహాయక సహకారాలు అందించాలని కోరారు. నగర కమిషనర్ ప్రవీణ్ చంద్ మాట్లాడుతూ బుగ్గ వంక పై నిర్మించనున్న పెడెస్ట్రైన్ బ్రిడ్జిల ప్రణాళికలకు ముఖ్యమంత్రి అంజాద్ భాష, నగర మేయర్ సహాయ సహకారాలు అందించారన్నారు.

నగర సుందరీకరణలో బాగంగా కూడళ్లు, రోడ్లు, డ్రైన్లు అభివృద్ధి దశలో ఉన్నాయని వాటిని పూర్తి చేసేందుకు శక్తివంచన లేకుండా పనిచేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్లు నిత్యా నందా రెడ్డి, ముంతాజ్ బేగం, నగర కార్పొరేటర్లు, మున్సిపల్ అధికారులు, సచివాలయ సిబ్బంది, నాయకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయండి

**కడప, మేజర్న్యూస్:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మూడు రోజుల జిల్లా పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ స్పందనహాలులో ముఖ్యమంత్రి జిల్లా పర్యటనకు సంబంధించి ముందస్తు ఏర్పాట్లపై జేసీ జి.గణేష్ కుమార్, ఏ ఎస్పీ తుషార్ డూడీ, నగర కమీషనర్ జి.ఎస్.ఎస్. ప్రవీణ్ చంద్, అసిస్టెంట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, పాడా ఓఎస్డీ అనిల్ కుమార్ రెడ్డి, డీఎఫ్ఓ సందీప్ రెడ్డి, డిఆర్వో గంగాధర్ గౌడ్‌లతో కలిసి జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ వి.విజయ్‌రామరాజు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి జిల్లా పర్యటనలో భాగంగా ఈ నెల 23 న బద్వేలు (గోపవరం), కడప, ఇడుపులపాయ, 24న సింహాద్రిపురం, 25న పులివెందులలో వివిధ కార్యక్రమాల్లో పాల్గొననున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి జిల్లా పర్యటనను విజయవంతం చేయడానికి జిల్లా అధికారులకు వివిధ బాధ్యతలను అప్పగించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి పర్యటనలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా ప్రణాళికా బద్దంగా గట్టి ఏర్పాట్లు చేయాలని విధులను కేటాయించిన అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాలలో ప్రోటోకాల్ ప్రకారం అన్ని ఏర్పాట్లతో పాటు పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాట్లు చేయాలని సంభందిత అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటన ప్రాంతాల్లో హెల్త్ క్యాంపులు, హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేయాలని సంబంధిత శాఖాధికారులను ఆదేశించారు.

ఈ మేరకు విధులు కేటాయించిన అధికారులందరూ అప్రమత్తంగా ఉంటూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనకు ప్రణాళిక బద్ధంగా ఏర్పాట్లను పూర్తిచేసి విజయవంతం చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో కడప, జమ్మలమడుగు, బద్వేలు, పులివెందుల ఆర్డీవోలు మధుసూదన్, శ్రీనివాసులు, వెంకటరమణ, వెంకటేశ్వర్లు, డీపీవో ప్రభాకర్ రెడ్డి, జెడ్పి సీఈవో సుధాకర్ రెడ్డి, సిపివో వెంకట్రావు, డ్వామ పీడి యదుభూషన్ రెడ్డి, హౌసింగ్ పీడి కృష్ణయ్య, ఐసీడీఎస్ పీడి శ్రీలక్ష్మి, స్టెప్ సీఈవో సాయి గ్రేసి, డిఎంహెచ్ఓ డా.నాగరాజు, రిమ్స్ సూపరింటెండెంట్ డా. రమాదేవి, రిమ్స్ ప్రిన్సిపాల్ డా.సురేఖా, ఆర్ & బి, పీఆర్ ఎస్ఈలు మహేశ్వర రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, డిటీసీ మీరా ప్రసాద్, ఫ్యాక్టరీస్ ఛీఫ్ ఇన్స్పెక్టర్ కృష్ణమూర్తి, మున్సిపల్ కమిషనర్లు, రెవెన్యూ, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆగి ఉన్న పాలవ్యాన్ ను ఢీకొన్న కాలేజీ బస్సు




**పీలేరు మేజర్ న్యూస్:** మంగళవారం ఉదయం సుమారు 7 గంటల ప్రాంతంలో పీలేరులోని మార్కెట్ యార్డ్ క్రాస్ రోడ్డు మధ్య ఆగి ఉన్న పాల వ్యాన్ ను ఎస్ వి సెట్ కళాశాలకు చెందిన బస్సు అతివేగంగా వచ్చి నిలబడి ఉన్న పాల వ్యాన్ ను ఢీకొంది. రోడ్డులో తిరుమలకు నడిచి వెళుతున్న పాదచారులకు ప్రాణాపాయం నుండి తృటిలో తప్పించుకున్నారు. బస్సులో విద్యార్థులు ఎవరూ లేకపోవడం తో వారికి కూడా ప్రాణాపాయం తప్పింది ఎవరికి ఎలాంటి ప్రాణనష్టం కలగలేదు. ఆ ప్రాంతంలో ఉన్నవారు పోలీసులకు చరవాణి ద్వారా తెలపడంతో వారు హుటాహుటిన వచ్చి పాలవ్యాలను పంపివేసి కళాశాల బస్సును, డ్రైవర్ ను స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కేసులలో పట్టుబడ్డ సారా, నల్ల బెల్లంను పింఛా నదిలో వదిలిన అధికారులు



**పీలేరు మేజర్ న్యూస్:** స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అదనపు ఎస్పీ డాక్టర్ రాజ్ కమల్ ఆదేశాల మేరకు అన్నమయ్య జిల్లా స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో ఎస్పీ బి శ్రీనివాసులు సమక్షంలో పీలేరు సర్కిల్ పరిధిలో గతంలో వివిధ కేసులలో పట్టుబడ్డ 300 కిలోల నల్ల బెల్లం, 30 లీటర్ల సారాను మంగళవారం పింఛ అనేది ఏటిలో పారుతున్న నీటిలో పారవేశామని వీటి విలువ సుమారు 13500 అని స్థానిక స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సీఐ వై గురు ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయచోటి ఎస్ ఈబిఏఈఎస్ రవి, పీలేరు ఇన్చార్జ్ ఎస్ హెచ్ ఓ ట్రైనీ ఏఈఎస్ వినోద్ కుమార్ నాయక్, స్థానిక ఎస్సై లక్ష్మీనరసయ్య మరియు సిబ్బంది బాలకృష్ణ గంగాదేవి తదితరులు పాల్గొన్నారు.

## సిటీఎం రైల్వే స్టేషన్ అభివృద్ధి మండలి సభ్యులుగా కృష్ణయ్య వర్మ, పూల నాగరాజు

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** మదనపల్లె సిటీఎం స్టేషన్ అభివృద్ధి మండలి సభ్యులుగా బీజేపీ సీనియర్ నాయకులు కృష్ణయ్య వర్మ,పూల నాగరాజులను కేంద్ర ప్రభుత్వం నియమించింది. ఈ నేపథ్యంలో బీజేపీ నాయకులు బర్నేపల్లె రవికుమార్ ఆధ్వర్యంలో మంగళవారం వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరైన బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల కృష్ణమూర్తి,యల్లపల్లె ప్రశాంత్ లు మాట్లాడుతూ పార్టీ కొన్ని సంవత్సరాలుగా సేవలందించిన తగిన ప్రాధాన్యత లభించిందన్నారు. ఆనంతరం కృష్ణయ్య వర్మ,పూల నాగరాజులు మాట్లాడుతూ మదనపల్లె రైల్వే సమస్యలు తీర్చడానికి తమవంతు కృషి చేస్తామని తెలిపారు. మదనపల్లె నుంచి తిరుపతి మీదుగా హైదరాబాద్ వెళ్లే వెంటాద్రి ఎక్స్ ప్రెస్ రైలు ,అయ్యప్పస్వామి భక్తులకు కేరళ వెళ్ళడానికి లింక్ రైళ్లు,మదనపల్లె నుంచి వాణిజ్య అవసరాలు తీర్చడానికి ప్రత్యేక గూడ్స్ రైళ్ళు,తిరుపతి నుంచి మదనపల్లెకు శాశ్వతంగా ఒక షెటెల్ రైలు,మదనపల్లె నుంచి బెంగుళూరు మార్గాన్ని కూడా రీసర్వే చేసి మదనపల్లె ప్రజలకు రైల్వే సేవలు అందుబాటులోకి తీసుకొస్తామని స్పష్టం చేశారు. అదేవిధంగా అజ్మీర్,రాజస్థాన్ కు ప్రత్యేక రైళ్లు నడపడానికి కేంద్ర రైల్వే మంత్రి దృష్టికి సమస్యలు తీసుకెళ్తామన్నారు. కాచిగూడ నుంచి బెంగళూరు వెళ్తున్న వందే భారత్ రైలుకు గత ప్రభుత్వాల హయాంలో ఎక్కువగా బొగ్గు,డీజిల్ ఇంజన్ రైళ్లే ఉండేవని,కానీ నరేంద్రమోడీ ప్రధానమంత్రి అయిన తర్వాత విద్యుత్‌తో నడిచే రైళ్లకే ప్రాధాన్యమిచ్చారన్నారు. రైల్వే స్టేషన్లను కూడా ఎయిర్ పోర్ట్ తరహాలో అభివృద్ధి చేస్తున్నారని కొనియాడారు. దేశ వ్యాప్తంగా వందేభారత్ రైల్ సర్వీసులను ప్రారంభించడం గొప్ప విషయమన్నారు. కేంద్ర ప్రభుత్వం రైల్వేలకు ఇస్తున్న ప్రాధాన్యంతో రైల్వే రంగం అన్నివిధాలా అభివృద్ధి సాధిస్తోందని కితాబునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు డాక్టర్ జి.అజ్మతుల్లా ఖాన్,జిల్లా ఆర్టీఐ కన్వీనర్ దినేష్,మధు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## మైనారిటీల సామాజికాభివృద్ధి జగన్ ధ్యేయం

### -రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ అబ్దుల్ కలీమ్



**వాల్మీకిపురం మేజర న్యూస్:** మైనారిటీల సామాజికాభివృద్ధి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ధ్యేయమని రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ అబ్దుల్ కలీమ్ అన్నారు. మంగళవారం ఆయన స్థానిక ఉర్దూ అకాడమీ గ్రంథాలయం, కంప్యూటర్ శిక్షణ కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముస్లిం మైనారిటీల అభ్యున్నతి కోసం వైసీపీ ప్రభుత్వంలో జరుగుతున్న కృషి గతంలో ఎప్పుడు జరగలేదన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ పాలనలో చంద్రబాబు నాయుడు మైనారిటీలను వంచనకు గురి చేయగా, ప్రస్తుత వైసీపీ పాలనలో మైనారిటీలకు భరోసా కల్పించే విధంగా సీఎం జగన్మోహన్ రెడ్డి చర్యలు చేపడుతున్నారని తెలిపారు. రాష్ట్రంలోని ముస్లిం మైనారిటీలను సీఎం జగన్మోహన్ రెడ్డి గుండెలో పెట్టుకొని సామాజిక అభివృద్ధికి అన్ని విధాల చేయూతనిస్తున్నట్లు వివరించారు. 2018లో అప్పటి సీఎం చంద్రబాబు నాయుడు దుల్హన్, విదేశీ విద్య పథకాలకు మంగళం పాడగా, సీఎం జగన్మోహన్ రెడ్డి తిరిగి వాటిని పునరుద్ధరించి అమలు చేస్తున్నట్లు తెలిపారు.

## వారపు సంతలో కనీస సదుపాయాలు కల్పించాలి

### - జనసేన పార్టీ రాయలసీమ కో-కన్వీనర్ గంగారపు రామదాస్ చౌదరి

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** ప్రతి మంగళవారం వేలమందితో కళకళలాడే మదనపల్లె వారపు సంతలో కనీస సదుపాయాలు కల్పించడంలో పాలకులు విఫలమయ్యారని జనసేన పార్టీ రాయలసీమ కో-కన్వీనర్ గంగారపు రామదాస్ చౌదరి విమర్శించారు. మంగళవారం మదనపల్లె వారపు సంతలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో జనం కోసం జనసేన పట్టణ బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యాపారస్తులు,సంతకు వచ్చిన కొనుగోలు దారులకు జనసేన పార్టీ గాజు గ్లాసును వివరిస్తూ జనసేన పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా రామదాస్ చౌదరి మాట్లాడుతూ వ్యాపారస్తుడిని మాట్లాడిన,రైతుని మాట్లాడిన,కొనుగోలు దారుడుని మాట్లాడిన రాబోయేది జనసేన టీడీపీ సంకీర్ణ ప్రభుత్వంమేనని వాళ్లే చెప్పడం జరుగుతుందనన్నారు. నిత్యం కళకళలాడే మదనపల్లె వారపు సంతలో కనీస సదుపాయాలు లేకపోవడం బాధకరమన్నారు. మరుగుదొడ్లు, విశ్రాంతి భవనం ఏర్పాటు చేస్తామని హామి ఇచ్చారు. నారాలోకేష్ యువగళం ముగింపు యాత్ర సంధర్భంగా తెలుగుదేశం శ్రేణులు అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. జనసేన టీడీపీ సంయుక్త ప్రభుత్వంలో శాంతియుతంగా ఉండేందుకు తగిన చర్యలు తీసుకొంటామని అలాగే యువతకు ఉపాధి కల్పన రైతంగానికి గిట్టుబాటు ధర,మహిళలకు సాధికారత అన్ని విభాగల్లో చిత్తశుద్ధి తో జనసేన,తెలుగుదేశం ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి జంగాల శివరామ్ రాయల్,రాష్ట్ర చేనేత విభాగ ప్రధాన కార్యదర్శి అడపా సురేంద్ర,టౌన్ ప్రెసిడెంట్ నాయని జగదీష్,రూరల్ మండల అధ్యక్షులు గ్రానైట్ బాబు,రామసముద్రం మండలం ఉపాధ్యక్షులు గడ్డం లక్ష్మీపతి,రెడ్డెమ్మ, చంద్రశేఖర, నవాజ్, జంగాల గౌతమ్,జయ,రాజారెడ్డి,రవి,విజయ్ కుమార్,గంగులప్ప,ఆది నారాయణ, నాగవేణి, లవన్న,పవన్ శంకర,గణేష్,తోట కళ్యాణ్,జస్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## జనసేన - టిడిపి కూటమితోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

### - జనసేన నాయకులు శ్రీరామ రామాంజనేయులు



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** జనసేన –టిడిపి కూటమితోనే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి సాధ్యమని జనసేన సీనియర్ నాయకులు శ్రీరామ రామాంజనేయులు పేర్కొన్నారు. మదనపల్లి నీరుగట్టువారిపల్లె రాజానగర్, చిన్నపయ్య నగర్ ప్రాంతాల్లో 36వ రోజు ఇంటింటికి తెలుగుదేశం – జనసేన ఉమ్మడిగా ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా మౌళిక సదుపాయాలు కొరత ఈ ప్రాంతంలో తీవ్రంగా వున్నాయనీ ప్రజలు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా శ్రీరామ రామాంజనేయులు మాట్లాడుతూ జనసేన – టిడిపి కూటమి అధికారంలోకి రాగానే ప్రజల కష్టాలు తొలగిపోతాయన్నారు. ముఖ్యంగా ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పనకు తొలి ప్రాధాన్యతనిస్తామన్నారు. వ్యవసాయ రంగం తర్వాత ఎక్కువ మంది ఆధారపడి జీవిస్తున్న రంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందన్నారు. సరైన ఉపాధి లేక చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకోవడం బాధాకరమన్నారు. మా ప్రభుత్వం రాగానే చేనేత రంగాన్ని,చేనేత కార్మికులను ఆదుకుంటామని స్పష్టం చేశారు. జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లాల ప్రధాన కార్యదర్శి దారం అనిత ఆధ్వర్యంలో జరిగిన జరిగిన ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ వీరమహిళ ప్రియాంక, జనసైనికులు తుపాకుల ధరణి రాయల్,కుప్పాల శంకర,కోటకొండ చంద్రశేఖర్,తక్కోళ్ల శివ,యాసిన్,గణేష్,కోనేటి శ్రీనివాసులు,షేక్ బహదూర్,రవి,హేమంత్ జనసేన నాయకులు,తెలుగుదేశం కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వంట వార్పుతో నిరసన తెలిపిన అంగన్వాడి వర్కర్లు, హెల్పర్లు

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిరవధిక సమ్మె 8వ రోజుకు చేరుకుంది. ఇందులో భాగంగా మంగళవారం మదనపల్లె ఐసిడిఎస్ కార్యాలయం వద్ద వంటావార్పుతో నిరసన తెలిపారు. ఐసిడిఎస్ మదనపల్లె ప్రాజెక్ట్ ప్రెసిడెంట్ డిఆర్ మధురవాణి ఆధ్వర్యంలో జరుగుతున్న అంగన్వాడీల నిరసనకు సిఐటియు జిల్లా కోశాధికారి హరేంద్రనాథ శర్మ,జిల్లా ఉపాధ్యక్షులు ప్రభాకర్ రెడ్డిలు మద్ధతు ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీల నిరవధిక సమ్మెను పరిష్కరించాల్సిన ప్రభుత్వం చోద్యం చూస్తుందని విమర్శించారు. గడిచిన ఎనిమిది రోజులుగా వివిధ పద్ధతుల్లో వారు నిరసన తెలియజేస్తున్న ప్రభుత్వం ఏమాత్రం స్పందించక పోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అంగన్వాడీల సమస్యలను పరిష్కరించి న్యాయం చేయాలని కోరారు. మదనపల్లి ప్రాజెక్టు ప్రెసిడెంట్ మధురవాణి మాట్లాడుతూ తాము అనేక పద్ధతుల్లో ప్రభుత్వానికి తమ విజ్ఞప్తులు తెలియజేసిన స్పందించకపోవడంతోనే నిరవధిక సమ్మెకు పూనుకున్నామని స్పష్టం చేశారు. ప్రభుత్వం అంగన్వాడీలకు ఇచ్చిన హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి గంగా,విజయ,హరిత, అకిరున్నిసా, భాగ్యమ్మ,లక్ష్మీదేవి మరియు మదనపల్లె,నిమ్మనపల్లె,రామసముద్రం మండలాలకు సంబంధించిన ఐసీడీఎస్ ఉద్యోగులు పాల్గొన్నారు.



## పులివెందుల కోర్టులో సిబిఐ అధికారులు



**పులివెందుల మేజర్ న్యూస్:**మాజీ మంత్రి వైయస్ వివేకానందరెడ్డి హత్య కేసుకు సంబంధించి మంగళవారం పులివెందుల కోర్టుకు సిబిఐ అధికారులు చేరుకున్నారు. సిబిఐ అధికారి ఎస్పీ రాంసింగ్, వైయస్ సునీత, రాజశేఖర్రెడ్డి పైన రెండు రోజుల క్రితం పులివెందుల పోలీసులు ఎఫ్ఎఆర్ నమోదు చేశారు. దీనికి సంబంధించి సిబిఐ అధికారులు పులివెందుల కోర్టుకు సర్టిఫైడ్ కాఫీల కోసం వచ్చి అక్కడ నుంచి తిరిగి జమ్మలమడుగు కోర్టుకు వెళ్లారు.

## ఇస్రో రోబోటిక్స్ ఛాలెంజ్ -2024లో మిట్స్ విద్యార్థుల ప్రతిభ



**కురబలకోట,మేజర్ న్యూస్ :** మదనపల్లె పట్టణం సమీపంలో గల మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు బి.టెక్ మూడవ సంవత్సరము కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్) చదువుతున్న ఎం.విశ్వనాథ్, ఎం.చైతన్య, జి.వినయ్,ఎం.వెన్నెల, ఎస్.వైష్ణవి,జి .బిందుశ్రీ,సి.స్వాతి,జి.జయ శ్రీ,వెంకట మురళీధర్ రెడ్డి,మరియు సనత్ కుమార్ లు ఇస్రో రోబోటిక్స్ ఛాలెంజ్ –2024లో ప్రతిభ కనపరిచినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ రోబోటిక్ కింగ్స్ పేరుతో ఈ ఛాలెంజ్ లో చంద్రయాన్ –4కు కావలసిన విక్రమ్ ల్యాండర్ నమూనాలను కనుగొనుటకు నూతన టెక్నాలజీని ఈ విద్యార్థులు తయారుచేయుటకు అవకాశం లభించిందని తెలిపారు.ఇస్రో వారు చంద్రుడు మరియు ఇతర ఖగోళ వస్తువులకు భవిష్యత్తులో రోబోటిక్ అన్వేషణ మిషన్లకు సన్నద్ధమవుతోంది.ఈ లక్ష్యాలకు అనుగుణంగా సాంకేతిక అభివృద్ధి కార్యకలాపాల్లో పాల్గొనేందుకు విద్యాసంస్థలు అండ్ పరిశ్రమలకు ప్రత్యేక అవకాశాలను కల్పించేందుకు ఈ ఛాలెంజ్ ను నిర్వహించడం జరిగింది.ఇందులో సుమారు 1000 టీంలకుపైగా ఇందులో పాల్గొనగా,50 బృందాలను ఇస్రో ఎంపిక చేయగా అందులో మిట్స్ కళాశాల బృందం ఒకటని ఆయన అన్నారు.అంతరిక్ష రోబోటిక్స్లో అభివృద్ధి అవకాశాలను అందించే లక్ష్యంతో అంతరిక్ష రోబోటిక్స్ ఛాలెంజ్ నిర్వహించడం,తద్వారా భవిష్యత్ మిషన్‌ల కోసం రోబోటిక్ రోవర్ల వినూత్న ఆలోచనలు మరియు డిజైన్లను భారతీయ యువతకు అవకాశ కల్పనకై ఇది మంచి అవకాశమన్నారు.ప్రతిభ కనపరిచిన ఈ విద్యార్థిని విద్యార్థులను కళాశాల కరెస్పాండంట్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల,కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్,విభాగాధిపతి డాక్టర్ చొక్కనాదం అధ్యాపకులు మరియు విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

## జలవనరుల శాఖ సేవలను వేగవంతం చేయాలి
### - ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి

**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్:** జలవనరుల శాఖ సేవలను వేగవంతం చేయాలని ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. మంగళవారం రాయచోటి పట్టణంలోని బస్ స్టాండ్ సమీపంలో ఏర్పాటైన ఇరిగేషన్ ఎస్ ఈ, జిల్లా జలవనరుల శాఖ అధికారి కార్యాలయాన్ని ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా హంద్రీ నీవా కాలువల నిర్మాణాల పూర్తికి తీసుకోవాల్సిన చర్యలపై శ్రీకాంత్ రెడ్డి ఎస్.ఈ తో చర్చించారు. వెలిగల్లు ప్రాజెక్ట్ డివిజనల్ కార్యాలయం కూడా రాయచోటిలో ఏర్పాటుకు కృషి చేస్తామని శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. ఎంఎల్ఏ శ్రీకాంత్‌రెడ్డి చొరవతో ఎస్‌ఈ కార్యాలయం ఏర్పాటు కావడం హర్షదాయకం ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి చొరవతో జిల్లా కేంద్రంలో ఇరిగేషన్ ఎస్ ఈ కార్యాలయం ఏర్పాటు కావడం పట్ల అటు ఇరిగేషన్ అధికారులు, ఇటు రైతులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. సమగ్ర పరిపాలన సౌలభ్యం కోసం ఎస్ ఈ కార్యాలయం ఏర్పాటు కావడానికి కృషి చేసిన ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి కి ఇరిగేషన్ ఎస్ ఈ వెంకట్రామయ్య, డిఎస్ కృష్ణమూర్తి, డిఈ లు వెంకటేశ్వర రావు, భరత్ కుమార్, ఏఈలు ప్రత్యేక కృతజ్ఞతలు




తెలిపారు. మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, స్టేట్ సివిల్ సప్లైస్ డైరెక్టర్ పోలు సుబ్బారెడ్డి, మండల బిసి నాయకుడు పల్లపు రమేష్, వైఎస్ఆర్ సిపి పట్టణ అధ్యక్షుడు రియాజుర్ రెహమాన్, ఫయాజ్ అహమ్మద్, ఎంపిటిసి కాకులపల్లె రమణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ సానుభూతి పరులే టీడీపీలో చేరారు : వైసీపీ నాయకులు

**చెన్నూరు మేజర్ న్యూస్:** టీటీడీ పార్టీ సానుభూతిపరులే టిడిపిలో చేరారే తప్ప వైసిపి కార్యకర్తలు ఎవరు కూడా టిడిపి పార్టీలో చేరలేదని మండల వైసీపీ నాయకులు అన్నారు.మంగళవారం మండలంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వైసీపీ నాయకులు మాట్లాడుతూ సోమవారం చెన్నూరులోని రాజుల కాలనీ,లక్ష్మీనగర్ సరస్వతి నగర్‌లో నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి పుత్తా నరసింహారెడ్డి చేపట్టిన బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఆ కాలనీకి చెందిన టీడీపీ సానుభూతి పరులు కొందరికి టిడిపి కండువాలు వేసి వారంతా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుండి టిడిపిలో చేరారని చెప్పుకుంటున్నారని కండువా వేసుకున్న వారంతా గతంలో నుండి తెలుగుదేశం పార్టీ సానుభూతి పరులేనని ఎన్నికలలో ఆ పార్టీ తరపున ఏజెంట్గా కూర్చున్న వారిని అలాంటి వారు నేడు టిడిపిలో చేరారని చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు.అంతే కాకుండా బిసి సామాజిక వర్గానికి చెందిన వెంకటయ్య అనే వ్యక్తి వారి కార్యక్రమంలో ఫోటోలో కనిపించడంతో అతను కూడా టిడిపిలో చేరారని ప్రచారం చేసుకోవడం విడ్డురంగా ఉందన్నారు. ఎమ్మెల్యే రవీంద్రనాథ్ సహాయంతోనే ఆయా పోస్టు వచ్చిందని నాకు సహాయం చేసిన ఎమ్మెల్యేకు కృతజ్ఞుడిగా ఉంటానని నేను పార్టీని వీడే ప్రసక్తి లేదన్నారు.వైసీపీ కార్యకర్తలు టీడీపీలో చేరారని చెప్పుకోవడం



అవాస్తామని ఆయన విలేకరుల సమావేశంలో చెప్పారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా జగన్మోహన్ రెడ్డిని రెండోసారి ముఖ్యమంత్రి కావడం ఖాయమని.అలాగే రవీంద్రనాథ్ రెడ్డికి మండలంలో అత్యధిక మెజారిటీ తీసుకొస్తామని మరల ఎమ్మెల్యేగా రవీంద్రనాథ్ రెడ్డి విజయం సాధించడం తద్యమన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ జి.ఎన్ భాస్కర్ రెడ్డి ఎంపీ చీర్ల సురేష్ యాదవ్, కళ్యాణ్,అన్వర్,అబ్దుల్ రబ్ ఎర్రసాని మోహన్ రెడ్డి,నిత్యపూజయ్య, పవన్ కుమార్ రెడ్డి కిషోర్ పిచ్చయ్య,శ్రీనివాసులు పాల్గొన్నారు.





## లంకమల అభయారణ్యంలో కేంద్ర శాస్త్రవేత్తల పర్యటన

**సిద్దవటం మేజర్ న్యూస్:** సిద్దవటం అటవీ రేంజ్ పరిధిలోని లంకమల అభయారణ్యంలో మంగళవారం కేంద్ర శాస్త్రవేత్తల బృందం శ్యామల్ తికాదర్, ఐశ్వర్య మహేశ్వరి, జే.ఎ జాన్సన్ లతో కూడిన శాస్త్రవేత్తల బృందం పర్యటించింది. వారి జీవ వైవిధ్య స్థితిగతులు, వైల్డ్ లైఫ్ స్యాంచురీ అభివృద్ధి ప్రణాళికలు, అడవి జంతువుల మనుగడ, ఔషధ మొక్కలను పరిశీలించి తగు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సబ్ డీఎఫ్ఓ స్వామి వివేకానంద, రేంజర్ కళావతి, డిప్యూటీ రేంజర్ ఓబులేసు, ఫారెస్ట్ బీటు అధికారులు ఆది విశ్వనాథ్, అటవీ సిబ్బంది పాల్గొన్నారు.

## పండిత్ రాంప్రసాద్ బిస్మిల్ అష్ఫాఖుల్లా ఖాన్ పోరాటం మరువలేనిది

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్ :** పండిత్ రాంప్రసాద్ బిస్మిల్ అష్ఫాఖుల్లా ఖాన్ పోరాటం మరువలేనిదని ఇన్సాఫ్ జిల్లా కార్యదర్శి షరీఫ్, మన ప్రజా సేవా సమితి వ్యవస్థాపకులు అధ్యక్షులు అయూబ్ ఖాన్, యం పి జె రాష్ట్ర అధ్యక్షులు సలీం తెలిపారు. మంగళవారం అష్ఫాఖుల్లా ఖాన్, రాంప్రసాద్ బిస్మిల్ ల 96 వ వర్ధంతి సందర్భంగా స్థానిక ప్రెస్ క్లబ్ వారి చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ మాతృభూమి విముక్తి కోసం ప్రాణాలను తృణప్రాయంగా భావించి బ్రిటిష్ వలస పాలకులపై విప్లవించి అమరుల్కైన యోధాగ్రేసులలో ఒకరు అష్ఫాఖుల్లాఖాన్ అన్నారు. ప్రజాస్వామిక సిద్ధాంతం పట్ల గౌరవంగల ఆయన సహచరుల మెజారిటీ నిర్ణయానికి సమ్మతి తెలిపారని, ఆ పథకం ప్రకారంగా 1925 ఆగష్టు 9న కాకోరి గ్రామం వీరీదుగా వెళ్ళే రైలులో తరలిస్తున్న ప్రభుత్వ ఖజానాను పది మంది సభ్యుల గల విప్లవకారుల దళం సాహసోపేతంగా కైవసం చేసుకుందని, ఆ సంఘటనతో ఒక్కసారిగా ఖంగుతిన్న బ్రిటీష్ ప్రభుత్వం అష్ఫాఖ్ ఊహించినట్టే విప్లవకారుల వీరీద విరుచుకపడటంతో అష్ఫాఖుల్లాతో పాటుగా ఆర్మీ సభ్యులంతా అజ్ఞాతంలోకి వెళ్ళిపోయారని, అష్ఫాఖుల్లా మాత్రం ఏడాదిపాటు అజ్ఞాత జీవితం గడిపిన పిదప స్వగ్రామానికి చెందిన ఒక మిత్రద్రోహి కారణంగా ఢిల్లీలో అరెస్టయ్యారని, ఆయనకు పలు ఆశలు చూపి, మత మనోభావాలను కూడా రెచ్చగొట్టి లొంగదీసుకోటానికి ప్రభుత్వం విఫల ప్రయత్నాలు చేసిందని, చివరకు కాకోరి రైలు సంఘటన విచారణ ప్రారంభమ్కొందని, ఆ సమయంలో ఆర్మీ నాయకుడు రాంప్రసాద్ బిస్మిల్‌ను శిక్ష నుండి తప్పించేందుకు కాకోరి రైలు సంఘటనకు తాను మాత్రమే పూర్తి బాధ్యుడనంటూ తన న్యాయవాది సలహాకు భిన్నంగా ఉన్నత న్యాయస్థానానికి అష్ఫాఖ్ రాతపూర్వకంగా తెలుపుకున్నారని వివరించారు. చివరకు ఆయనతోపాటు సహచర మిత్రులకు కూడా కోర్టు ఉరిశిక్షలు విధిస్తూ తీర్పునిచ్చింది.మాతృభూమి కోసం ప్రాణాలర్పించటం మహాద్భాగ్యమని ప్రకటించిన అష్ఫాఖ్‌ను 1927 డిసెంబరు 19న ఫైజాబాదు జ్కెలులో ఉరితీశారని తెలిపారు. ఈ సందర్భంగా 'నా మాతృభూమి సర్వదా భోగభాగ్యాలతో విలసిల్లాలి. నా హిందూస్థాన్‌కు స్వేచ్ఛ లభిస్తుంది



చూడండని, చాలా త్వరగా బానిసత్వపు సంకెళ్లు తెగిపోతాయి' అని ఎంతో ఆత్మవిశ్వాసంతో దేశ భవిష్యత్తును ప్రకటించిన అష్ఫాఖుల్లా ఖాన్ ఉరితాడును సంతోషంగా స్వీకరిస్తూ, తన వందేళ్ళ జీవితాన్ని 27 ఏళ్ళకే ముగించుకుని తరలి వెళ్ళిపోయారని వారన్నారు. నేడు దేశంలో బి జే పి,ప్రభుత్వం కులాల మధ్య ప్రాంతాల మధ్య తినే తిండిమీద కట్టుకునే బట్టమీద ఆంక్షలు విధిస్తు పరిపాలన సాగిస్తుందని, ఈ తరునంలో కుల మతాలకు అతీతంగా సోదరభావంతో వుండాలని దేశ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మాలిక్, బాదుల్లా, బాష, మహమ్మద్, ప్రసాద్ మరియు మస్తాన్ లు పాల్గొన్నారు.

# జగనన్నతోనే సంక్షేమాభివృద్ధి సాధ్యం



**వేంపల్లె మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డితోనే సంక్షేమాభివృద్ధి సాధ్యమని ఎంపిటిసి భారతీ, వార్డు సభ్యుడు అంజీ అన్నారు. మంగళవారం స్థానిక 17వ వార్డు పరిధిలో జగనన్నే ఎందుకు కావాలి కార్యక్రమం నిర్వహించారు. అలాగే ప్రతి గడపకు వెళ్లి ప్రస్తుత ప్రభుత్వ పాలన, గత టిడిపి పాలనపై ప్రజల్లో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలనే కాకుండా చెప్పని అనేక హమీలను సిఎం జగన్అమలు చేశారన్నారు. సచివాలయ, వాలంటీర్ల ద్వారా నేరుగా లబ్ధిదారునికి సంక్షేమ ఫలాలను అందేలా శ్రీకారం చుట్టారన్నారు. గత టిడిపి పాలనతో పోల్చితే, ప్రస్తుతం ఎలాంటి అవినీతి లేకుండా పారదర్శక పాలన కొనసాగుతోందన్నారు. జగనన్న రాష్ట్రాన్ని, రాష్ట్ర ప్రజలను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నారని , అందుకు జీర్ణించుకోని ప్రతిపక్ష టిడిపి నాయకులు లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. మండల స్థాయి నుంచి గ్రామస్థాయికి పాలన తీసుకొచ్చి.. ప్రతి పేదవాడి కుటుంబానికి అండగా నిలిస్తున్నట్లువివరించారు.వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి రాష్ట్ర ప్రగతి, రాష్ట్ర ప్రజల అభ్యున్నతే ముఖ్యమని చెప్పారు. మళ్లీ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి పట్టం కట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని.. మళ్లీజగనన్నేముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకుడు ప్రేమ్ సాగర్ రెడ్డి, సచివాలయ కన్వీనర్ రమేష్ బాబు, గృహసారథులు శీను, కొండయ్య, మడక అంజీ తదితరులు పాల్గొన్నారు.

# బలిజ సేవాసమితిచే సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేస్తాం

– బలిజ సేవాసమితి అధ్యక్షులు బీపీఎల్ విజయ్ కుమార్ వెల్లడి



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** బలిజల అభ్యున్నతికి పని చేస్తూనే,కులమతాలకు అతీతంగా సేవా కార్యక్రమాలు విస్తృతం చేస్తూ మదనపల్లె బలిజ సేవాసమితి ముందుకెళ్తోందని బలిజ సేవా సమితి అధ్యక్షులు బీపీఎల్ విజయ్ కుమార్ పేర్కొన్నారు. బలిజ సేవాసమితి 30వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఇందులో భాగంగా కృష్ణదేవరాయల సర్కిల్ (మల్లికార్జున సర్కిల్) లో కృష్ణదేవరాయల విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరంపార్టీ కార్యాలయంలో పూజలు,వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ బలిజ సేవాసమితి ఏర్పాటై 30 ఏళ్లు పూర్తి చేసుకున్నట్లు చెప్పారు.ముఖ్యంగా సంఘాన్ని అభివృద్ధి చేయడంతో పాటు కులమతాలకు అతీతంగా సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ ఆదర్శంగా నిలిచామన్నారు.కృష్ణదేవరాయల విగ్రహా విష్కరణ అనంతరం బలిజ కులస్తుల కళ్యాణ మండపాన్ని నిర్మిస్తున్నామన్నారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి,ఎంపీ మిథున్ రెడ్డి, ఎమ్మెల్యే నవాజ్ బాషాల సహాయ సహకారాలతో మండపాన్ని నిర్మిస్తున్నట్లు తెలిపారు.అడిగిన వెంటనే మండపానికి స్థలంమంజూరుచేయించినఘనత పెద్దిరెడ్డి కుటుంబానికే దక్కుతుందని కొనియాడారు. బలిజల సంక్షేమం,అభివృద్దే ధ్యేయంగా సంఘం పనిచేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.మున్సిపల్ వైస్ చైర్మన్ జింకా వెంకటా చలపతి మాట్లాడుతూ బలిజ సేవా సమితి ఆధ్వర్యంలోసేవాకార్యక్రమా లనువేగవంతం చేస్తున్నట్లు తెలిపారు.దీంతో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతోందన్నారు. ఈ రకంగా సంఘం ముందుకు దూసుకెళ్తోం దన్నారు. సేవా కార్యక్రమాల నిర్వహణే సంఘం లక్ష్యమని ఆయనస్పష్టం చేశారు.ఈ కార్యక్ర మంలో సంఘం నాయకులు విజయలక్ష్మీభాస్కర్,పగడాలసూర్య నారాయణ, రాజభవన్‌రాజా,జంగాలశివరాం, శ్రీరామ రామాంజనేయులు,స్టోర్‌మోహన,సూపర్‌మార్కెట్ శ్రీనివాసులు,పూలనాగరాజ,బోర్ వెల్ సుధా పాల్గొన్నారు.

# ఘనంగా అష్ఫాఖుల్లా ఖాన్ 96వ వర్ధంతి : అమరవీరులకు ఘన నివాళులు...



**బి. కొత్తకోట, మేజర్‌న్యూస్ :** భరతమాత ముద్దు బిడ్డ, భారత స్వాతంత్ర సంగ్రామంలో మొట్ట మొదటిసారిగా ఉరి కంబమెక్కిన వీరుడు అష్ఫాఖుల్లా ఖాన్ 96 వ వర్ధంతిని బి.కొత్తకోట నగర పంచాయతీలో ఘనంగా నిర్వహించారు. అల్ ఎహసాన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం స్థానిక జ్యోతి బస్టాండులో అష్ఫాఖుల్లా ఖాన్,రాజేంద్ర లాహిరి,రాంప్రసాద్ బిస్మిల్, రోషన్ సింగ్, తదితరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా సభ్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అసోసియేషన్ నాయకులు ఎల్.హసేన్ ఖాన్, ఎన్.కృష్ణారెడ్డి, టిడిపి నాయకులు నారాయణస్వామి రెడ్డి, సిపిఐ నాయకులు ఎస్. బషీర్ ఖాన్,ఎస్.మనోహర్ రెడ్డి, వైసీపీ యువ నాయకులు నక్కామహేష్ మాట్లాడుతూ ఉత్తరప్రదేశ్ లోని షాజహాన్ పూర్ లో 1900 సంవత్సరం అక్టోబర్ 22వ తేదీన, పెద్ద జమీందారీ కుటుంబంలో జన్మించిన అష్ఫాఖుల్లా ఖాన్ విద్యార్థి దశనుండే దేశభక్తి, జాతీయ భావాలు అలవర్చుకున్నారని, మితిమీరిపోతున్న ఆంగ్లేయుల ఆగడాల వల్ల వలస పాలకులపై తీవ్ర విముఖతను పెంచుకొని, రాంప్రసాద్ బిస్మిల్ నాయకత్వంలో స్థాపించిన హిందుస్థాన్ రిపబ్లిక్ అసోసియేషన్ లో చేరి, ఆయనకు ప్రాణ స్నేహితుడుగా మారాడని, దేశంలోని ముస్లిం యువకులలో దేశభక్తి భావాలు పెంపొందించడంలో ఎంతగానో కృషి చేశాడని కొనియాడారు. ఈ సంఘటన తర్వాత బ్రిటిష్ ప్రభుత్వం దోపిడీ, హత్య కేసులు నమోదు చేసి, రాంప్రసాద్ బిస్మిల్, అష్ఫాఖుల్లా ఖాన్,రాజేంద్ర లాహిరి,రోషన్ సింగ్ లను అరెస్టు చేసి,1927 డిసెంబర్ 19న ఈ అమరవీరులను ఉరితీసారని ఆవేదన చెందారు.అమరజీవి అష్ఫాఖుల్లా ఖాన్ దేశంలోని ఏడు కోట్ల ముస్లింలలో దేశ స్వాతంత్రం కోసం ఉరికంబాన్ని ఎక్కబోతున్న మొట్టమొదటి అదృష్టవంతుడిగా గర్వపడుతున్నానంటూ ఉరి తాడును ముద్దాడి తానే మెడలో వేసుకున్నారని, భరతమాత స్వేచ్ఛ కోసం సర్దార్ భగత్ సింగ్, రాజగురు,సుఖ్ దేవ్ కంటే నాలుగు సంవత్సరాల ముందే ఉరిశిక్ష పడిన దేశభక్తుడు హష్ఫాఖుల్లా ఖాన్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సంఘం నాయకులు అయూబ్ ఖాన్,మోదిన్ సాబ్, నాసిర్, ఎం.డి.ఫరూక్,అఫ్రిద్ టిడిపి నాయకులు కనకంటిప్రసాద్, సుధాకర్, ఏఐటీయూసీ నాయకులు జి.రఘునాథ్, ఎం.గంగులప్ప స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలతో ప్రజలు సంతృప్తికరం..



**ములకలచెరువు, మేజర్ న్యూస్ :** ములకలచెరువు మండలంలోని కదిరినాధునికోట మరియు నాయునిచెరువుపల్లి గ్రామ పంచాయతిలో మంగళవారం వికసిత భారత్ కార్యక్రమం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు అటల్ పెన్షన్ యోజన ,ప్రధాన మంత్రి ఆవాస్ యోజన,జలజీవన్ మిషన్ఉజ్వల యోజన,డిజిటల్ ఇండియా,జన్ దన్ యోజన, పీఎం కిసాన్ యోజన, ఆయుష్మాన్ భారత్, విశ్వకర్మ యోజన, ఉపాధిహామీ పథకం, జీవన సురక్ష మరియు జీవనజ్యోతి, గరీబ్ కళ్యాణ్ యోజన, ప్రధానమంత్రి గ్రామ్ సడక్ యోజన (గ్రామీణ రహదారులు), మహిళా శిశు సంక్షేమము ( అంగన్వాడీ), గ్రామీణ భూముల అధికారిక సర్వే,సమగ్ర శిక్ష మరియు ఆశ్రమ పాఠశాలలు (స్కూల్స్) పెన్షన్ పథకాలుమొదలైన వాటి గురించి లబ్ధిదారులకు వివరించడమైంది.2047 వ సంవత్సరాని కల్లా అభివృద్ధి చెందిన భారత దేశం ఆవిష్కృతం చేయడానికి కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల గురించి వివరించారు.కార్యక్రమంలో ఎంపీడీవో పోలప్ప, మండల పరిషత్ అధ్యక్షులు సాయి లీల ఉమామహేశ్ ,కదిరినాధునికోట సర్పంచ్ శంకర్ రెడ్డి,జెడ్పీటీసీ మోహన్ రెడ్డి , వై యస్ ఆర్ సి పి మండల కన్వీనర్ మాధవ రెడ్డి నాయునిచెరువుపల్లి సర్పంచ్ సంధ్య జనార్ధన్ రెడ్డి,బి గోపాల్ రెడ్డి,జయరామి రెడ్డి,నగేష్,మంగరాజు,మనోహర్ గౌడ్ ప్రజలు మండల అధికారులు పాల్గొన్నారు.

# అంగన్వాడీల భారీ ర్యాలీ

– తమ డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి



**వేంపల్లె మేజర్‌న్యూస్:** గత ఎనిమిది రోజుల నుంచి సమ్మె చేస్తున్న అంగన్వాడీ టీచర్లు,ఆయాలు భారీ ర్యాలీ నిర్వహించారు. మంగళవారం స్థానిక ఐసిడిఎస్ కార్యాలయంనుంచినాలుగురోడ్ల కూడలి వరకు ర్యాలీ నిర్వహించి, అనంతరం మానవహారం ఏర్పడ్డారు. కనీస వేతనం కింద రూ.26 వేలు పెంచడంతో పాటు న్యాయపరమైన తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. అలాగే ప్లాస్టిక్ ప్లేట్లతో దుకాణాల వద్ద బిచ్చమెత్తారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్అధ్యక్షురాలుసరస్వతి, శైలజ తదితర అంగన్వాడీలు పాల్గొన్నారు.

# నవశకం భారీ బహిరంగ సభకు కనివినీ ఎరుగని ఏర్పాటు



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి,యువ నాయకుడు నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర నేటితో ముగియనుంది.ఈ నేపథ్యంలో గురువారం విజయనగరం – విశాఖపట్నం మధ్యలో నిర్వహించనున్న నవశకం ముగింపు సభకు కనివినీ ఎరుగని రీతిలో ఏర్పాట్లు జరుగుతున్నాయని టిడిపి రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె. వెంకటేష్ పేర్కొన్నారు.ఇందులో భాగంగా బుధవారం సభ ఏర్పాట్లను తెలుగుదేశం నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో నిలిచిపోయే విధంగా యువగళం పాదయాత్ర దిగ్విజయంగా పూర్తి చేసిన నారా లోకేష్ కు శుభాకాంక్షలు తెలిపారు.ఈ భారీ బహిరంగ సభకు టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు,జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తో పాటు తెలుగుదేశం,జనసేన ముఖ్య నాయకులు హాజరవుతున్నారన్నారు.కావున ఈ సభకు రాష్ట్ర నలుమూలల నుండి టిడిపి నాయకులు,కార్యకర్తలు తరలిరావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు రాటకొండ మధుబాబు,చౌడేపల్లి మండల తెలుగు యువత ప్రధాన కార్యదర్శి కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బాబు షూరిటీ భవిషత్తు గ్యారంటీ కార్యక్రమంలో పాల్గొన్న పుట్టా

**మైదుకూరు మేజర్‌న్యూస్ :** మైదుకూరు నియోజకవర్గం లోని ఖాజీపేట మండలం పుల్లూరు పంచాయతీ కొట్టాల,రవుతఖాన్ పల్లె,అంబేత్కర్ సర్కిల్ లో బాబు షూరిటీ భవిషత్తు గ్యారంటీ ఇంటింటి ప్రచార కార్యక్రమంలో కార్యకర్తల తో పాల్గొన్న మైదుకూరు టిడిపి ఇన్ ఛార్జ్ పుట్టా సుధాకర్ యాదవ్ కాలనీ లో ప్రతి ఇంటింటి కీ వెళ్లి మహిళలు,రైతులు,ప్రజలను కలసి బాబు ప్రకటించిన మ్యాని పోస్ట్ లోని మహాశక్తి పథకం గురించి వివరించడం జరిగినది.కుటుంబానికి సంవత్సరానికి మూడు సిలిండర్లు, మహిళలకు జిల్లాలో ఆర్టీసి లో ఉచిత ప్రయాణం,చదువుకునే పిల్లలకు ఒక్కరికీ 15 వేలు, నిరుద్యోగ భృతి 3 వేలు,మహిళకు నెలకు 15 వందలు తదితర పథకాలను ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తిప్పిరెడ్డి లక్ష్మిరెడ్డి, వెంకట సుబ్బయ్య,సుబ్బయ్య,హరి, సారే నాయుడు, ఖదీరుల్లా, ఫరూఖ్, వీరయ్య,నాగసివారెడ్డి, జండాల్ భాష,తదితర తెదేపా నేతలు పాల్గొన్నారు.



# క్రీడల్లో మంచి విజయాలను సొంతం చేసుకోవాలి

- కరస్పాండెంట్ బి.చక్రపాణి రెడ్డి
- రాష్ట్రస్థాయి టార్గెట్ బాల్ పోటీల్లో ద్వితీయ స్థానం కైవసం



**వేంపల్లె మేజర్‌న్యూస్:** ప్రతి విద్యార్థి చదువుతో పాటు క్రీడల్లో మంచి విజయాలను సొంతం చేసుకోవాలని శ్రీచైతన్య ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ బి.చక్రపాణిరెడ్డి తెలిపారు. పాఠశాల ఆవరణలో రాష్ట్రస్థాయి టార్గెట్ బాల్ పోటీల్లో ద్వితీయ స్థానం కైవసం చేసుకున్న విధ్యార్థులను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 17న సత్యసాయి జిల్లా ధర్మవరంలో జరిగిన టార్గెట్ బాల్ పోటీల్లో రాణించి, 12 మంది విద్యార్థులు రాష్ట్రస్థాయి ద్వితీయ స్థానం కైవసం చేసుకున్నట్లు వివరించారు. అలాగే గెలుపొందిన విధ్యార్థులు వచ్చే జనవరి మాసం 13,14,15 తేదీల్లో హైదరాబాద్ నందు జరిగే జాతీయస్థాయి టార్గెట్ బాల్ పోటీల్లో పాల్గొనున్నట్లు వెల్లడించారు. విజేతలుగా నిలిచిన విధ్యార్థుల పట్ల కరస్పాండెంట్ తో పాటు డైరెక్టర్లు చేతన్ రెడ్డి, చైతన్య రెడ్డిలు హర్షం వ్యక్తం చేశారు. అలాగే విధ్యార్థులకు ప్రోత్సాహ మెమోంటో, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో పిఇటి చంద్రశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్‌గా బాధ్యతలు చేపట్టిన కె.వి కృష్ణయ్య



**కలసపాడు మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన కలసపాడు లోని విద్యుత్ సబ్ స్టేషన్ నందు గతంలో పని చేస్తున్న ఏఈ బదిలీ వెళ్లడంతో ఇక్కడ ఖాళీగా ఉండడంతో బి కోడూరు మండలం లో పనిచేస్తున్న కె.వి కృష్ణయ్య మంగళవారం ఉదయం కలసపాడు విద్యుత్ సబ్టేషన్ నందు బాధ్యతలుస్వీకరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో విద్యుత్ సమస్యల పైన విచారించి రైతులకు ప్రజలకు అందుబాటులో ఉండి విద్యుత్ సరఫరా చేయించేందుకు కృషి చేస్తామని ఆయన తెలిపారు మండలంలోని రైతులు వ్యవసాయదారులు విద్యుత్ కు సంబంధించిన సమస్యలుఏవైనా ఉంటే ఏ సమయంలో ఏ సమయంలోనైనా మా దృష్టికి తీసుకువస్తే వెంటనే చర్యలు తీసుకొని రైతులకు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడి చిన్నస్వామి నాయక్ విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే స్టేషన్ కౌన్సి లేటీవ్ కమిటీ మెంబర్‌గా వాకచర్ల సుబ్బారావు

**రైల్వే కోడూరు మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు మండలంలో భారతీయ జనతా పార్టీకి సేవలు అందించినందుకుగాను ఆయన సేవలను గుర్తించి అధిష్టానం గుంతకల్లు డివిజన్ దక్షిణ మధ్య రైల్వే కోడూరు స్టేషన్ కౌన్సిలేటివ్ కమిటీ మెంబర్‌గా నియమించారని వాకచర్ల సుబ్బారావు తెలిపారు. ఆయన మాట్లాడుతూ ప్రజలకు, నాతోటి వారికి ఏ విషయంలో నైనా సహకారం అందిస్తానని ఆయన అన్నారు. అనంతరం డిక్లరేషన్ ఫారాన్ని రైల్వే స్టేషన్ స్టాఫు అయిన బాలాజీ, నాగరాజులకు సోమవారం అందజేశారు.నా మీద నమ్మకంతో నన్ను ప్రతిపాదించిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.



# విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచనలు పెంపొందించడానికి సైన్స్ ఫెయిర్




**లక్కిరెడ్డిపల్లి మేజర్‌న్యూస్ :** విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచనలు పెంపొందించడానికి సైన్స్ ఫెయిర్ ఏర్పాటు చేశారని ఎంఈఓలు చక్రే నాయక్, వెంకటసుబ్బయ్య, విశ్రాంత ఎంఈఓ సెల్వరాజులు పేర్కొన్నారు.మంగళవారం స్థానిక ఏపీ మోడల్ స్కూల్లో మండల స్థాయి సైన్స్ ఫెయిర్ నిర్వహించారు.విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్టులను విశ్రాంత ఎంఈఓ సెల్వరాజు, ప్రిన్సిపాల్ శివ శంకర్‌రెడ్డిలుప్రాజెక్టుల నమూనాలను పరిశీలించి ముగ్గురు విద్యార్థులను జిల్లా స్థాయి సైన్స్ ఫేర్ కు ఎంపిక చేశారు. జిల్లాస్థాయి సైన్స్ ఫేర్ కు ఏపీ మోడల్ స్కూల్, దేవలంపల్లి, జడ్పీ హైస్కూల్ లక్కిరెడ్డిపల్లి జడ్పీ బాలుర పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు.ఈ ప్రాజెక్టులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు విశ్రాంత ఎంఈఓ సెల్వరాజు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సైన్స్ పట్ల ఆసక్తి కలిగించడానికి సృజనాత్మక ఆలోచనలు పెంపొందించడానికి ప్రాజెక్టు వర్క్ లో విద్యార్థి దశ నుంచి అలవర్చుకోవడం మంచిది అన్నారు. శాస్త్రీయ పరిజ్ఞానంతో కూడిన ప్రాజె క్టులు విద్యార్థులు తయారుచేసి వారి ప్రతిభను బయట ప్రపంచానికి తెలపాలన్నారు. శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంఅభివృద్ధి చెందుతున్న పోటీ ప్రపంచంలో విద్యార్థుల మెదడుకు పదును పెడుతున్నారని చిన్న చిన్న ప్రాజెక్టులు చేసి గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదగాలని అన్నారు.సైన్స్ ఎంతో అభివృద్ధి చెందుతుందని ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు పరిశీలకులు విజయ, నిత్య పూజయ, సుధీర్ కుమార్ విద్యార్థులు పాల్గొన్నారు.

# నేడు ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి ముందస్తు జన్మదిన వేడుకలు



వేముల మేజర్ న్యూస్: వేముల మండలం లోని స్థానిక వేముల లోని కస్తూర్బా గాంధీ గురుకుల విశ్వ విద్యాలయం నందు నేడు అనగా బుధవారం ఉదయం 10.15 నిమిషాలకు ప్రియతమ నాయకులు,సంక్షేమ పథకాల సృష్టి కర్త రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి 51 వ ముందస్తు జన్మదిన వేడుకలను వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ అధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు వారు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకటనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి 51 వ ముందస్తు జన్మదిన వేడుకలను వేముల లోని కస్తూర్బా గాంధీ గురుకుల విశ్వ విద్యాలయం నందు విద్యార్థుల సమక్షం లో జరుపుతున్నాం అని, ఈ కార్యక్రమం లో 250 మంది విద్యార్థులకు సీఎం జన్మదినం సందర్భంగా దుప్పట్లు పంపిణీ అలాగే విందు బొజనం , విద్య సామగ్రి అందిస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమం కు ముఖ్య అతిధులుగా పాడ ఓ ఎస్ డీ అనిల్ కుమార్ రెడ్డి,మండల కన్వీనర్ నాగెళ్ళ సాంబ శివ రెడ్డి,జెడ్పీటీసీ కొకటం వెంకట బయపు రెడ్డి లు హాజర్అవుతారుఅనివారు అన్నారు.అలాగే మండలం లోని సర్పంచ్ లు ఎంపీటీసీ లు వివిధ ప్రజా ప్రతినిదులు నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి డిమాండ్లను వెంటనే ఆమోదించాలి

రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరి వీడాలి - అంగన్వాడీలకు కొండంత అండగా ఉంటాం -అన్నమయ్య డిసిసి అధ్యక్షుడు షేక్ అల్లా ప్రకాష్



అంగన్వాడి వర్కర్లకు మద్దతు తెలుపుతున్న కాంగ్రెస్ నేతలు

**రాయచోటి , మేజర్ న్యూస్:** గత 8 రోజులుగా అంగన్వాడి వర్కర్లు ధర్నా చేస్తున్న కూడా రాష్ట్ర ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేదని డిసిసి అధ్యక్షుడు షేక్ అల్లాబకష్ అన్నారు. దుర్మార్గపు పాలనలో ఎందరో ఉద్యోగులు, ప్రభుత్వ రంగసంస్థల కార్యకర్తలకు సరిగ్గా జీతాలు అందక అన్యాయమైపోతున్నా ముఖ్య మంత్రి జగన్ రెడ్డి పట్టించుకోకపోవడం చాలా బాధాకరమన్నారు. అన్నమయ్య జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సింగం రామకృష్ణారెడ్డి, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు చెన్న కృష్ణ, ఎస్సీ సెల్ బరుగు మంజునాథ,డిసిసి ఉపాధ్యక్షురాలు ఆఫ్రిన్,నాయక్ ల తో కలిసి కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగిన అంగన్వాడి వర్కర్ల ధర్నాకు వెళ్లి వారు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా అల్లాబకేష్ మాట్లాడుతూ అంగన్వాడి వర్కర్లకు కేవలం రూ. 7000/- లు జీతాలు ఇవ్వడం చాలా అన్యాయమని ప్రభుత్వంపై ఆయన మండిపడ్డారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మొండి వైకిరిని వీడి అంగన్వాడి సమస్యలు తక్షణం తీర్చాలి. అటు కేంద్రంలో, ఇటురాష్ట్రంలో సాగుతున్న అరాచక పాలనను చమరగీతం పాడి 2024 లో రాహుల్ గాంధీని ప్రధాని చేయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధికారం వచ్చాక అంగన్వాడి వర్కర్ల ను ప్రభుత్వ ఉద్యోగస్తులుగా గుర్తించి వారి న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించుటకు పిసిసి రాష్ట్ర అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్, మీడియా చైర్మన్ డాక్టర్ ఎన్ తులసి రెడ్డి ల సహకారంతో రాహుల్ గాంధీ దృష్టికి తీసుకెళ్లి అంగన్వాడి సమస్యలను పరిష్కరించుటకు పూర్తిగా సహకరిస్తామని ఆయన ఒక భరోసా ఇచ్చారు.తక్షణం రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి వర్కర్స్ సమస్యలను గుర్తించి రూ. 15000/- నుండి రూ.20,000 /-వరకు జీతాలు పెంచాలని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

# ప్రజా గళమై ప్రభంజనంలా సాగిన లోకేష్ యువగళం

- టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి మన్నూర్ అక్బర్




**చెన్నూరు మేజర్‌న్యూస్:** నారా లోకేష్ 97 నియోజకవర్గాల్లో చేపట్టిన యువగళం పాదయాత్ర ప్రభంజనంలా సాగి విజయవంతంగా పూర్తయ్యిందని టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి మన్నూర్ అక్బర్ అన్నారు.ఈ సందర్భంగా మన్నూర్ అక్బర్ విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం యువగళం మొదలవ్వగానే జీఓ నెంబర్ 1ని తెచ్చి ఎన్ని ఆంక్షలు విధించిన ఆటంకం కలిగించే ప్రయత్నం చేసినా మొక్కవోని దీక్షతో యువగలాన్ని ప్రజా గళంగా లోకేష్ ముందుకు సాగించారన్నారు.ఈ ఏడాది జనవరి 27వ తేదీన కుప్పంలో మొదలైన 'యువగళం' పాదయాత్ర 226 రోజుల పాటు 97 నియోజకవర్గాల పరిధిలోని 2100 పై చిలుకు గ్రామాల మీదుగా 3132 కిలోమీటర్ల మేర సాగిందన్నారు. యువగళం పాదయాత్ర చేపట్టినప్పుడు ఎమ్మెల్యేలు, మంత్రులు నారా లోకేష్‌ను అవమానించి వ్యక్తిగతంగా టార్గెట్ చేసిన ప్రతి ఒక్కరికి ఆయన సమాధానం ఇచ్చారన్నారు. మరోవైపు వైసీపీ ప్రభుత్వం పాదయాత్ర ఎలాగైనా ఆపాలని అట్టెం టూ మర్డర్ కేసు, ఎస్సీ,ఎస్టీ అక్రమ కేసులు నమోదు చేసినప్పటి ప్రజల మద్దతుతో ప్రజల కోసం పని చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో అక్రమ ఇసుక, భూకబ్జాలు, అత్యాచాలు, అక్రమ దాడులు, అక్రమ కేసులు,పేదల మీద అధిక మద్యం ధరలు పెంచారని వాటన్నిటి ప్రశ్నిస్తూ ప్రజల్లో చైతన్యము పరిచరన్నారు. రాష్ట్రంలో యువతకు స్ఫూర్తిగా సమాజానికి ఏమికావాలో తెలుసుకున్న వ్యక్తిగా వివిధ రకాల సమస్యలు మహిళలమ్మ తల్లులకు, నిరుద్యోగులకు,రైతులకు,ఉద్యోగస్తులకు,బడుగు, బలహీన మైనా రిటీ దళిత గిరిజన పేదలకు అండగా లోకేష్‌బాబుఅండగాఉన్నాడని తెలి పారు.ఈ కార్యక్రమంలో మైనారిటీ రాష్ట్ర కార్యదర్శి గగ్గటూర్ నజిర్, సయ్యద్ యూనుస్,మైనారిటీ నాయకులు రాజంపేట అబ్దుల్ సలాం,బాబయ్య పాల్గొన్నారు.




# స్కౌట్ శిక్షణతో క్రమశిక్షణ

– అన్నమయ్య జిల్లా నూతన కార్యవర్గం ఏకగ్రీవం

– భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ రాష్ట్ర సెక్రటరీ భానుమూర్తి రాజు వెల్లడి

**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్ :** స్కౌట్ శిక్షణతో క్రమశిక్షణ పెంపొందుతుందని భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ రాష్ట్ర సెక్రటరీ భాను మూర్తి రాజు తెలిపారు. రాయచోటి లోని గర్ల్స్ హైస్కూల్లో మంగళవారం ఉదయం అన్న మయ్య జిల్లా భారత్ స్కౌట్ అండ్ గైడ్స్ నూతన అసోసి యేషన్ ఎంపిక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్కౌట్ మాస్టర్లు, గైడ్ కెప్టెన్లతో ఆయన మాట్లాడుతూ అన్ని పాఠశా లలలో స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్ ఏర్పాటుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అకడమిక్ క్యాలెండర్ ఆధా రంగా స్కౌట్ విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాల న్నారు. ఈ శిక్షణ ద్వారా విద్యా ర్థులలో క్రమశిక్షణ, దేశభక్తి, సేవ భావం పెం పొందు తుందన్నారు. . స్కౌట్ సర్టిఫికెట్ కలవారికి విద్యా ఉద్యోగ అవకాశాలలో రిజర్వేషన్ సౌకర్యం ఉందని దానిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. **జిల్లా నూతన కార్యవర్గం ఎంపిక ఏకగ్రీవం....** అన్నమయ్య జిల్లాకు భారత్ భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ నూతన కార్యవర్గాన్ని మంగళ వారం ఉదయం గర్ల్స్ హైస్కూల్లో జరిగిన సమావేశంలో ఏకగ్రీ వంగా ఎంపిక చేసుకున్నారు. ఈ సమావేశానికి హాజరైన రాష్ట్ర కార్యదర్శి భానుమూర్తి రాజు ఆధ్వర్యంలో 82 మంది స్కౌట్ మాస్టర్లు, గైడ్ కెప్టెన్లు ఈ నూతన కార్యవర్గ ఎంపికలో పాల్గొన్నారు. ఈ నూతన కార్యవర్గంలో ప్రెసిడెంట్ గా జిల్లా కలెక్టరు శ్రీ గిరీష పిఎస్ ఐఏఎస్, వైస్ ప్రెసిడెంట్ గా జాయింట్ కలెక్టర్ పరాన్ అహ్మద్, జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీరామ్ పురుషోత్తం డిస్టిక్ చీఫ్ కమిషనర్ గా, జిల్లా కార్యదర్శిగా మడితాటి నరసింహారెడ్డి ,జిల్లా ట్రెజరర్గా మార్ల ఓబుల్ రెడ్డి, డిస్టిక్ ఆర్గనైజింగ్ కమిషనర్గా విశ్వనాథం , నిర్మల, డిస్టిక్ ట్రైనింగ్ కమిషనర్గా ఎస్ నాగరాజా రెడ్డి, చంద్రసేన, డిస్టిక్ కమిషనర్సుగా ఉప విద్యాశాఖ అధికారిని వరలక్ష్మి,అసిస్టెంట్డైరెక్టర్ప్రసాద్ బాబు, ప్రధానో పాధ్యాయులు వేణుగోపాలరావు , రెడ్డన్న, పద్మజ, జాయింట్సెక్రటరీగాసులోచన తదితరులను ఏకగ్రీ వంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో లీడర్ ట్రైనర్శకుంతల, ఉమ్మడి కడప జిల్లా స్కౌట్స్ అండ్ గైడ్స్ సెక్రటరీ మడితాటి నరసింహారెడ్డి, అసిస్టెంట్ స్టేట్ఆర్గనైజింగ్కమిషనర్లక్ష్మీకర, వివిధ పాఠ శాలల స్కౌట్ మాస్టర్లు, గైడ్ కెప్టెన్లు పాల్గొన్నారు.



# మదనపల్లె లీ మార్షల్ ఆర్ట్ అకాడమీ విద్యార్థుల ప్రతిభ

– సౌత్ ఇండియా ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్ పోటీల్లో పతకాలు కైవసం




**మదనపల్లె,మేజర్న్యూస్ :** సౌత్ ఇండియా ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్ పోటీలు 2023 నందు మదనపల్లె లీ మార్షల్ ఆర్ట్ అకాడమీ విద్యార్థులు ప్రతిభ కనబర్చి పథకాలు సాధించారు. మంగళవారం బెంగుళూరు ఇంటర్నే షనల్ ఎయిర్‌పోర్ట్ రోడ్ దేవనహల్లి అనంత విద్యానికేతన ఇండోర్ స్టేడియం నందు ధనుంజయ ఆధ్వర్యంలో కరాటే పోటీలు జరిగాయి. ఇందులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అన్నమయ్య జిల్లా మదనపల్లె లీ మార్షల్ ఆర్ట్ అకాడమీ కిచెందినకరాటేవిద్యార్థులుకటాకుమితేవిభాగాల్లో అండర్ 6,8, 10,12, 14,16సంవత్సరాలు కేటగిరిలో పునీత్ కుమార్,మోహిత్ కుమార్,జహీర్, అర్బాజ్, జాహీర్, హారిక, జశ్విత,మినహిల్‌లు 8 బంగారు పతకాలు సాధిం చారు. అలాగే మిథున్,ధనుష్ లు మూడు రజిత పథకాలు,శంకర్ నిహాల్ సాయి,గౌరీ శంకర్,ఓవేశ్ లు మూడు కాంస్య పథకాలు సాధించి ప్రతిభ కనబరిచారని లీ మార్షల్ ఆర్ట్ అకాడమీ వ్యవస్థాపకులు మాస్టర్ మురళి స్పష్టంచేశారు. ఈకార్యక్రమానికిముఖ్యఅతిథులుగాసి. హెచ్. అరుణ్ మచ్చయ్య, సి. కె. చంగప్ప(లలిత్)లువిచ్చేసిబహుమతునుప్రధానం చేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ పోటీలలో విజేతలను లీ మార్షల్ ఆర్ట్ అకాడమీ వ్యవస్థాపకులుమాస్టర్మురళితోపాటు పలువురు మాస్టర్లును అభినందించారు.

# కష్టపడి పనిచేసే వారికే కాంగ్రెస్ పార్టీలో సముచిత స్థానం

– మదనపల్లె నియోజకవర్గ నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్



**మదనపల్లె,మేజర్న్యూస్ :** మదనపల్లె నియోజక వర్గంలోకాంగ్రెస్‌పార్టీ బలోపేతం చేయడానికి ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని,పార్టీలోని ప్రతి నాయకుడు,కార్యకర్తకుపార్టీలో పదవులు లభిస్తా యని మదనపల్లె నియోజకవర్గ నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్ పేర్కొన్నారు. మంగళవారం మదనపల్లె నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో నియోజకవర్గ నాయకులు ఎస్.రెడ్డీ సాహెబ్ ఆధ్వర్యంలో నూతనంగా పదవులు చేపట్టిన వారికి ఘనంగా సన్మానించారు. అన్న మయ్య జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షురాలు కె.మీనా కుమారి,ప్రధాన కార్యదర్శిగా వి.వెంకట రమణ,కార్యదర్శిగా ఎల్.చలపతి నియమించడం జరిగింది. ఎస్.రెడ్డి సాహెబ్ ఆధ్వ ర్యంలో వారికి పూలమాలలు వేసి దుశ్శాలువలతో ఘనంగా సత్కరిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి ఈ పదవులు అప్పగిం చిన పార్టీ అధిష్టానానికి,జిల్లా అధ్యక్షులు అల్లా బకస్, సహ కరించిన ఎస్.రెడ్డి సాహెబ్ ఇతర నాయ కులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేసు కుం టు న్నా మన్నారు. కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం తీసుకురా వడమే లక్ష్యంగా పనిచేస్తామనివారుస్పష్టం చేశారు. ఈ కార్యక్ర మంలో మదనపల్లె రూరల్ మండల అధ్యక్షులు వై.సురేంద్రరెడ్డి, నిమ్మన పల్లె మండల అధ్యక్షులు యస్.ముబారక్ ఖాన్, సీనియర్‌నాయకులుడాక్టర్ ఎస్.కే.బాషా, మహ బూబ్‌పీర్,మహమ్మద్‌అలీ,బిసి నాయకులు పాలేటి, మండల సీనియర్ నాయకులు పి.సోమ శేఖర్, నారాయణ, రవి, టి.వి.రమణ, బి.శరత్ కుమార్ రెడ్డి,సుర్యా, విజయ్, ఆనంద బాబు,మహిళా నాయకు రాలు శ్రీమతి రిజ్వాన, ప్రమీల, ఈశ్వరమ్మతోపాటు మండల నాయకులు ఖాసీమ్,శుభాష్,సమీర్ యుత్ నాయకులు భయ్యారెడ్డి,భానుప్రకాష్ రెడ్డి,చిన్ను పాల్గొన్నారు.

# అవకాశం ఇస్తే బద్వేల్ నుండి పోటీ చేస్తా



పెంచలయ్య కోటపాటి..

**కడప మేజర్న్యూస్ :** వచ్చే ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అవకాశం ఇస్తే బద్వేల్ నియోజకవర్గం నుండి పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నానని కోటపాటి పెంచలయ్య అన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ మా నాయకులు దివంగత రాజశేఖర్ రెడ్డి మృతి తర్వాత మా నాయకుడు జగన్మోహన్ రెడ్డిని ఎన్నో ఇబ్బందులు చేసినప్పటికీ ఆయన వెంటే ఉండి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పెట్టినప్పటి నుండి ఆయనతోనే కలిసి నడిచామని తెలిపారు. పార్టీ పెట్టినప్పటి నుండి కార్యకర్తగా ఎన్నో కార్యక్రమాలలో పాల్గొన్నానని తెలిపారు. నేను గతంలో దళిత నాయకులతో కలిసి ఎన్నో ఉద్యమాలలో పాల్గొనాలని తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని సంఘాలతో మాకు పరిచయాలు ఉన్నందువలన సంఘాల వారు కానీ కుటుంబ సభ్యులు కానీ నేను పోటీ చేస్తే మేము గెలిపించుకుంటామంటూ భరోసా ఇస్తున్నారని తెలిపారు. రాబోయే రోజుల్లో అట్లూరు నుండి ప్రచారాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఏదేమైనా రాష్ట్రంలో మళ్లీ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసేందుకు నా వంతు కృషి చేస్తానని తెలిపారు పార్టీ అధిష్టానం నాకు ఎమ్మెల్యే అవకాశం ఇవ్వకపోయినా ఎవరికిచ్చినా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించేందుకు కృషి చేస్తానన్నారు.



# డిసిసి చీఫ్ సెక్రెటరీగా అమీర్ బాష

**రాయచోటి , మేజర్న్యూస్:** అన్నమయ్య జిల్లా కాంగ్రెస్ కమిటీ చీఫ్ సెక్రటరీగా డీసీసీ అధ్యక్షుడు షేక్ అల్లాబకష్ తనకు నియమించినట్లు అమీర్ చెప్పారు. మంగళవారం డిసిసి కార్యాలయంలో ఆయన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో తాను చేసిన సేవలను గుర్తించి పదవి ఇవ్వడం జరిగిందన్నారు. పిసిసి రాష్ట్ర అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్, మీడియా ఛైర్మన్ డాక్టర్ ఎన్ తులసి రెడ్డి ఆశీస్సులతో ఈ పదవి లభించినట్లు ఆయన తెలిపారు. తనపై అల్లాబకష్ఉంచిననమ్మకంతోజిల్లాలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని అమీర్ తెలిపారు. ఈ పదవిలో నియామకానికి కృషిచేసిననాయకులందరికీపేరుపేరునాకృతజ్ఞతలు తెలిపారు. 2004 ఎన్నికల్లో అన్నమయ్య జిల్లాలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడానికి కృషి చేస్తానని అమీర్ భాష అన్నారు

# లైంగిక వేధింపుల నివారణపై అవగాహన

**వేంపల్లె మేజర్న్యూస్:** ఇడుపులపాయ ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీలో లైంగిక వేధింపుల నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు. మంగళవారం ట్రిపుల్ ఐటీలో మహిళలు, పిల్లలపై జరిగే అఘాయిత్యాలు వాటిని నిరోధించేందుకు చట్టపరమైన చర్యల గురించి విధ్యార్థినిలకు వివరించారు. చట్టపరంగా తమకున్న హక్కులపై అవగాహన లేని కారణంగా ఎంతోమంది మహిళలు అనేక రకాలుగా హింసను మౌనంగా భరిస్తున్నట్లు వెల్లడించారు. మహిళలకురక్షణకోసంకల్పించినవివిధచట్టాలపై అవగాహన కలిగి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డీన్ రత్నకుమారి, కమీటీ సభ్యులు ఉషశ్రీ, దీప్తి, సువర్ణ, అనూషరాజ్, అంజలి ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.




# మోడల్ టౌన్ అభివృద్ధి పనులు నిర్ణీత సమయంలోపు పూర్తి చేయాలి

**పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ :** మోడల్ టౌన్‌లో భాగంగా పులివెందుల పట్టణంలోజరుగుతున్నఅభివృద్ధిపనులునిర్ణీతసమయములోపు పూర్తిచేయాలని అధికారులను ఓ ఎస్ డి అనిల్ కుమార్ రెడ్డి ఆదేశించారు. మంగళవారం మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ తో కలిసి పట్టణంలోని సెంట్రల్ బోలే వార్డు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వివిధ దశల్లో జరుగుతున్న అభి వృద్ధి పనులు వాటికి కేటాయించిన గడువు లోపల పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. సెంట్రల్ బోలే వార్డు, జరుగుతున్న పనులతీరుపైఅధికారులనుఅడిగితెలుసుకున్నారు. ఈసందర్భంగా జరుగుతున్న పనులను వేగం పెంచేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచిం చారు. ప్రజలు ఇబ్బందులు పడకుండా పట్టణంలో పనులు చేపట్టాలన్నారు. ఏవైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కోడి రమణ, అధికారులు పాల్గొన్నారు.



# ఏపీ ఎమ్మార్పీఎస్ కార్యకర్తలతో సమావేశం



**యర్రగుంట్ల మేజర్ న్యూస్ :** పట్టణ పరిధిలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో ఎమ్మార్పీఎస్ నాయకుల ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. మంగళవారం ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు దండు వీరయ్య మాదిగ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఈనెల 30వ తారీఖున మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలు మరియు గ్రామాలలోని నాయకులను, కార్యకర్తలను సమావేశపరిచి మండల కమిటీ వేయడం జరుగుతుందని అన్నారు. కావున అందరూ కలిసికట్టుగా పనిచేసి ఆయా గ్రామ పంచాయతీలో గ్రామాల్లో తిరిగి సమావేశం ఏర్పాటు చేయడంలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ముందుగా ఉన్న కమిటీని రద్దు చేసి ఈ సమావేశంలో కొత్త కమిటీ వేయాలని నిర్ణయిం చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర చర్మ, డప్పు కళాకారుల అధ్యక్షులు నాగభూ షణం మాదిగ, జిల్లా ప్రధాన కార్యదర్శి సహదేవుడు మాదిగ,మండల యువ జనఅధ్యక్షులుకొమ్ము రఘురాముడు , జిల్లా కార్యదర్శి ఈశ్వరయ్య, రామయ్య, రామాంజనేయులు, మాతయ్య లతోపాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళల సేవలను గుర్తించాలి

– అంగన్ వాడీల ఉద్యమానికి తన వంతు సహాయం

– టిడిపి మాజీ రాష్ట్ర కార్యదర్శి సాయినాథ్ శర్మ..



మాట్లాడుతున్న సాయినాథ్ శర్మ..

**కమలాపురం మేజర్‌న్యూస్:** పసి పిల్లలను సంరక్షిస్తూ వారి ఉజ్వల భవిష్యత్తుకు పాటు పడుతున్న అంగన్ వాడీ మహిళలు చేస్తున్న నిరసనపై కనీసం చర్చించకుండా మంతనాలు జరపకుండా ఉద్యమాన్ని ఉక్కుపాదంతో అణిచివేయాలని చూస్తున్న సీఎం జగన్ మోహన్ రెడ్డి మహిళల ఆగ్రహానికి గురికాక తప్పదని టిడిపి మాజీ రాష్ట్ర కార్యదర్శి కాశిభట్ల సత్య సాయినాధ శర్మ అన్నారు. మంగళవారం అంగన్ వాడీ మహిళలు చేస్తున్న ఉద్యమానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని తెలపడమే కాకుండా వారు చేస్తున్న ఉద్యమంలో వంటావార్పుకు ఆర్థిక సాయం అందించారు. తొందరలోనే కమలాపురం నియోజకవర్గం లోని అంగన్ వాడీ మహిళలందరికీ తన సొంత డబ్బుతో బీమా ఏర్పాటుచేస్తాననితెలిపారు.. ఈ సంద ర్భంగా ఆయన మాట్లా డుతూ ఇప్పటికైనా సీఎం కళ్ళ తెరిచి అంగన్ వాడీ మహిళల సేవలను కష్టాని గుర్తించి వారికి తగిన జీతాన్ని కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి పక్షంలో ఉన్న జగన్ మోహన్ రెడ్డి అధికారం కోసం పాదయాత్రచేస్తూపోరుగు రాష్ట్రమైన తెలంగాణకన్నావేయిరూపాయలు ఎక్కువ ఇస్తానని హామీఇచ్చి ఇంతవరకు నెరవేర్చలేద న్నారు. ఇప్పటికైనాసీఎంఅంగన్ వాడీ మహిళల న్యాయమైనడిమాండ్లను పరిష్కరించాలన్నారు..



అంగన్వాడీ ఉద్యమంలో సాయినాథ్ శర్మ


# విలేఖరులు కావలెను

17 సంవత్సరాలుగా వెలువడుతున్న ప్రముఖ తెలుగు దినపత్రికలో పనిచేయడానికి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో విలేఖరి, ఆర్.సి. ఇన్‌చార్జి, స్టాఫ్ రిపోర్టర్‌గా పని చేయడానికి వెంటనే దరఖాస్తు చేసుకోండి.

**కడప జిల్లా**
**కడప నియోజకవర్గంలో**
కడప సిటీ, క్రైం
టౌన్, అర్బన్
**జమ్మలమడుగు నియోజకవర్గంలో**
జమ్మలమడుగు అర్బన్,
మైలవరం,
పెద్దముడియం

**ప్రొద్దుటూరు నియోజకవర్గంలో**
ప్రొద్దుటూరు రూరల్, అర్బన్
**మైదుకూరు నియోజకవర్గంలో**
చాపాడు, ఖాజీపేట,
బీ మఠం
**బద్వేలు నియోజకవర్గంలో**
బద్వేలు ఆర్సీ ఇన్‌చార్జ్
బద్వేలు టౌన్,అర్బన్

**అన్నమయ్య జిల్లా**
**రాయచోటిలో**
రాయచోటి క్రైం, సంబేపల్లి
**పీలేరు నియోజకవర్గంలో**
గుర్రంకొండ
**రాజంపేట నియోజకవర్గంలో**
ఒంటిమిట్ట, వీరబల్లి
ఓబులవారిపల్లి, పెనగలూరు

**మదనపల్లి నియోజకవర్గంలో**
మదనపల్లి రూరల్, అర్బన్
**తంబళ్లపల్లె నియోజకవర్గంలో**
పిటియం,
కడప వైఎస్సార్, అన్నమయ్య జిల్లాలలో అన్ని కేంద్రాల్లో పని చేయడానికి ఆసక్తి కలిగిన అనుభవజ్ఞులైన వారు సంప్రదించ వచ్చును.

సూర్య
యన్.ఆరీఫ్ అలి రీజినల్ మేనేజర్
ఇర్షాద్ బేగ్ బ్రాంచ్ మేనేజర్
సెల్ :
80740 10854
98854 04140
76720 42522


# బహుళ ప్రయోజనాల గోదామును ప్రారంభించిన ఎమ్మెల్యే



**ప్రొద్దుటూరు ప్రతినిధి మేజర్‌న్యూస్ :** బ్యాంకులకు మనం చెల్లించాల్సిన రుణం తప్పకుండా చెల్లిస్తేనే బ్యాంకు ప్రయోజనాలను మనం త్వరితగతిన పొందవచ్చని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి రైతులకు తెలిపారు. మండలపరిధిలోని కొత్తపల్లి పంచాయతీలో లింగాపురం గ్రామంలోకడపజిల్లాసహకారకేంద్ర బ్యాంకు ఆధ్వర్యంలో, ఆంధ్ర ప్రగతి రైతు సహకార సేవా సంఘం, నాబార్డ్ నిధులతో నిధి నిర్మించిన బహుళ ప్రయోజనాల సౌకర్య గోదామును ఎమ్మెల్యే , ఆప్కాబ్ చైర్మన్ మల్లెల ఝాన్సీ రాణి ప్రారంభించారు. 40 లక్షల రూపాయలతో గోదామును నిర్మించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న రైతులను ఉద్దేశి ంచి ఎమ్మెల్యే రాచమల్లు తెలిపారు. బ్యాంకులు డబ్బులు ఉన్న వారికే కాదని పేదల అభ్యున్నతి కోసం ఎన్నో రకాల రుణాలను సౌకర్యాలను బ్యాంకులో కల్పిస్తున్నాయని డిసిసిబి ద్వారా అందిస్తున్న రుణాల సొమ్మును ప్రతి ఒక్కరూ తిరిగి చెల్లించి జీరో వడ్డీ తో రుణాలు పొందాలని కోరారు.ఒక్కరోజుఆలస్యమైనా13 శాతం వడ్డీ చెల్లించాల్సి వస్తుందని వివరించారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో రైతులకు ఎన్నో రకాల సౌకర్యాలు కల్పిస్తున్నామని అన్నారు.ఆప్కబ్ చైర్మన్ మల్లెల ఝాన్సీరాణి మాట్లాడుతూ జిల్లాలో ప్రతి రెండు గ్రామాలకు ఒక గోదామును సహకార సంఘాల ద్వారా నిర్మిస్తున్నామని సహకార వ్యవస్థను బలోపేతం చేసి ప్రతి



రైతుకు వారి అర్హతను బట్టి రుణాలను అందిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో డిసిసిబి కడప బ్యాంకు సీఈవో రాజేంద్ర కుమార్ , ఎంపీపీ సాన బోయిన శేఖర్ యాదవ్ లింగాపురం సొసైటీ అధ్యక్షులుతుపాకుల ప్రతాప్ రెడ్డి తదితరులుపాల్గొన్నారు.ఈసందర్భంగా డ్వాక్రా గ్రూపులకు నాలుగు కోట్ల రూపాయల మెగా చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మంలో డ్వాక్రా మహిళలు, గ్రామ ప్రజలు, బ్యాంకు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## సూర్య పాఠకులకు విజ్ఞప్తి

సూర్య పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నేటి దినపత్రిక సూర్యలో ప్రచురితమయ్యే కథనాలు, వార్తలు మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మేము వార్తలను మరింత ఆసక్తికరంగా తీర్చిదిద్దడానికి వీలవుతుంది.

9885404140 ఫోన్ నెంబర్‌కు ప్రతి రోజూ ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగప డుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే...

**ప్రజా స్పందన, నేటి దినపత్రిక సూర్య**
వైఎస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లాలు
8074010854,9885404140
ఈ నెంబర్లకు సంప్రదించండి

# క్రమశిక్షణ, ఆత్మ విశ్వాసం, అంకితభావంతో చదివితే పోస్ట్ గ్రాడ్యుయేషన్ తర్వాత విజయం సాధ్యం

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్ :** క్రమశిక్షణ, ఆత్మ విశ్వాసం,అంకితభావంతోచదివితే పోస్ట్ గ్రాడ్యుయేషన్ తర్వాత విజయం సాధ్యమని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ, పిజి కళాశాలల కరస్పాండెంట్ అర్కటవేముల హరి నారాయణ తెలిపారు. మంగళవారం స్థానిక శ్రీ కృష్ణ గీతాశ్రమంలో శ్రీ వెంకటేశ్వర పిజి కళాశాల కళాశాలలో ఎంఎస్సీ కెమిస్ట్రీ విద్యార్థుల ఫ్రెషర్స్ డే వేడుకలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంకు విచ్చేసిన ఆయన మాట్లా డుతూ క్రమశిక్షణ, ఆత్మ విశ్వాసం,అంకితభావంతోచదివితే పోస్ట్ గ్రాడ్యుయేషన్ తర్వాత వివిధ రంగాలలో విజయాలను సాధించవచ్చని తెలిపారు. గత 13 సంవత్సరాలుగా ఈపీ.జికళాశాలనుంచి బయటకు వెళ్ళిన విద్యార్థులు మంచి ఉద్యోగాలను పొందారని గుర్తు చేశారు. పి.జి కళాశాల ప్రిన్సిపాల్ రామమోహన్ మాట్లాడుతూత మకళాశాల విద్యార్థులు యూనివర్శిటీ స్థాయి లో ప్రతిభ చాటుతున్నారని, అలాగే కెమిస్ట్రీ పి.జితర్వాత విద్యార్థులకుఫార్మసూటికల్ కంపెనీలలో, వాటర్ ప్యూరిఫికేషన్ ప్లాంట్ లలో, సిమెంట్ ఫ్యాక్టరి లలో, టీచింగ్‌రంగంలోఅనేకఉపాధి అవకాశాలు ఉన్నాయనివివరించారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్‌డాక్టర్‌మహ్మద్‌ముస్తఫా, ఇన్ చార్జ్ ప్రిన్సిపల్ శ్రీకాంత్ కుమర్ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ శారదా భవానీ, అధ్యాపకులు సురేంద్ర, సుబ్బలక్ష్మి పాల్గొన్నారు.




# ఆపదలో ఉన్నవారికి సహాయం చేయడం ఆయన నైజం



**చిట్వేలి మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలిమండలం పెనగలూరు మండలానికి చెందిన జిలకరమురళిగల్ఫ్ దేశాలలో ఆపద లో ఉన్న వారికి సహాయం చేయడం అలవాటు చేసుకున్నాడు చిన్నతనం నుంచే తోటి వారి కష్టాలలో ఉంటే చూడలేని మనస్తత్వం తన దగ్గర ఉన్నదానినివారికి చేతనైనంత సహా యం చేసేవాడు జీవనోపాధి కోసం గల్ఫ్ దేశాలకు వెళ్ళిన మురళి అక్కడ ఉద్యోగరీత్యా స్థిరపడ్డ తర్వాతదేశం గాని దేశం అనేకమంది అకాం లేక ఇబ్బంది పడుతూ యాక్సిడెంట్లు ఆత్మ హత్యలుచేసుకున్నా అనేకమంది కుటుంబా లకు చేదోడు వాదోడుగా ఉంటూ జిలకర మురళి అంటే సేవలకు సహాయా నికి బ్రాండ్ అంబాసిడర్ గా గల్ఫ్ ప్రాంతంలో గుర్తింపు పొందాడు అన్న మయ్య జిల్లా కాక ఆంధ్రప్రదేశ్ వ్యక్తులకే కాక గల్ఫ్ ప్రాంతంలో కష్టాలలో ఉన్న భారతీయులు ఎవరికైనా సహాయం చేయడం అలవాటుగా చేసుకు న్నాడు నిజంగా గల్ఫ్ ప్రాంతాలలో కష్టాలలో ఉన్న వారికి ఆపద్బాంధవుడు లాగా ఆదుకుంటూ సహాయం చేస్తు న్నాడు ఇతనికి మంచి జరగాలని గల్ఫ్ లోఉన్న ప్రజల కోడుకుంటున్నారు దేశం కానీ దేశంలో బిక్కు బిక్కు మంటూ కష్టాలలో ఉన్న వారికి కువైట్ బలిజ సేవా సంఘం అధ్యక్షులుగా జీలకర్ర మురళి సేవలు అభినందించదగ్గవి అని అక్కడ ఉపాధి కోసం గల్ఫ్ కి వెళ్ళిన ప్రజలు కోరుకుంటున్నారు.

# పాల ట్రక్కు ఢీకొని స్కూటరిస్టు దుర్మరణం

– చింతల రేవు పల్లిలో అలుముకున్న విషాదం...



**మదనపల్లి క్రైమ్ మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా, తంబళ్లపల్లి నియోజకవర్గం లోని ములకలచెరువు మండలం, వేపూరి కోట సమీపంలోని చీకటిపల్లి వద్ద పాల ట్రక్కు ఢీకొని స్కూటర్ దుర్మరణం చెందిన విషాదకర సంఘటన సోమవారం అర్ధరాత్రి జరిగింది. ఇందుకు సంబంధించి ములకలచెరువు ఎస్ఐ గాయత్రీ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. తంబళ్లపల్లి మండలం అన్నగారి పల్లి పంచాయతీ, పాలెం చింతల రేవు పల్లెకు చెందిన రమణప్ప కొడుకు ఎస్ గంగాద్రి 24 బైకులో సొంత పనిపై ములకలచెరువు మండలంలోని వేపూరి కోటకు వెళ్లాడు. అక్కడ పని ముగించుకుని తిరిగి స్వగ్రామానికి బైకులో వస్తుండగా మార్గమధ్యంలోని వేపూరు కోట సమీపాన ఉన్న చీకటి పల్లి వద్ద అర్ధ రాత్రి వేళ పాల ట్రక్కు గంగాద్రి ప్రయాణిస్తున్న బైకులు ఢీకొని తీవ్రంగా గాయపడి అపస్మార్క స్థితికి చేరుకున్నాడు.. సమాచారం అందుకున్న ములకలచెరువు ఎస్ఐ గాయత్రి ఘటనశాల మధ్యకు చేరుకుని రక్తపు మడుగులో పడి ఉన్న జతగాత్రుడిని చికిత్స నిమిత్తం 108 వాహనంలో వైద్య చికిత్స నిమిత్తం మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించారు. జిల్లా ఆస్పత్రి అత్యవసర విభాగంలో చికిత్స అందించే లోపే గంగాద్రి మృతి చెందాడు. ఘటనపై ఎస్ఐ గాయత్రి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. చింతల రేవు పల్లిలో అలుముకున్న విషాదం తంబళ్లపల్లి మండలంలోని చింతల రేవు పల్లెలో గంగాద్రి మృతి చెందడంతో విషాదం అలుముకుంది. అప్పటిదాకా అందరితోనూ సరదాగా నవ్వుతూ మాట్లాడిన గంగాధర్ రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందాడని చేదు వార్త వినడంతో విస్మయం చెందారు. మృతుని కుటుంబ సభ్యులు బంధువులు కన్నీరు మున్నీరుగా వినిపించడం సూపర్ ల హృదయాలను తీవ్రంగా కలిసి వేసింది. ఇంటికి పెద్ద దిక్కుగా ఉన్న గంగాద్రి ఇక లేడని తెలియడంతో ఆ వృద్ధ దంపతులు గుండెలబిసేలా భాదుకున్నారు. వారిని ఓదార్చడం ఎవరి తరం కాలేదు.

# అంగన్వాడి వర్కర్స్ సమ్మెలో భాగంగా వంట వార్పు కార్యక్రమం



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ సమ్మెలో భాగంగా మంగళవారం వినూత్నంగా వంటా వార్పు కార్యక్రమం నిర్వహించి అక్కడే వారు భోజనం ఏర్పాటు చేయడం జరిగినది. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తమ సమస్యలు పరిష్కరించే అంతవరకు రోజుకో విధంగా అధికారులకు ప్రజలకు తెలిసేలా నిరసనలు తెలియజేస్తామని మేము కోరుతున్నది ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీల అమలు మాత్రమే అని మేమేమి గొంతెమ్మ కోరికలు కోరడం లేదని అన్నారు ఈ కార్యక్రమంలో సిఐటియు పులివెందుల కార్యదర్శి గపూర్,అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ నాయకురాలు సలీమా,స్వప్న,సుధా,నాగేశ్వరమ్మ,సరస్వతి మొదలగు పాల్గొన్నారు.



# సోమల చక్రపాణి రెడ్డి మృతికి రెడ్యం సంతాపం

అతి చిన్న వయసులోనే మరణించడం అత్యంత బాధాకరం – కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పిన రెడ్యం

**మైదుకూరు మేజర్ న్యూస్ :** ఖాజీపేట మండలం, సన్నపల్లె గ్రామానికి చెందిన తెదేపా నేత సోమల మధుసూదన్ రెడ్డి కుమారుడు సోమల చక్రపాణి రెడ్డి (31) చాపాడు పోలీస్ స్టేషన్ సమీపంలో రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలై కర్నూలులోని కామినేని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. శవ పరీక్ష (పోస్ట్ మార్టం ) అనంతరం వారి స్వగ్రామం సన్నపల్లెలోని వారి స్వగృహానికి మంగళవారం సాయంత్రం మృతదేహాన్ని తెచ్చారు. తెదేపా రాష్ట్ర మాజీ కార్య నిర్వాహక కార్యదర్శి, ఏపీ ఎస్ఆర్‌టిసి మాజీ జోనల్ చైర్మన్ రెడ్యం వెంకటసుబ్బారెడ్డి చక్రపాణి రెడ్డి మృత



దేహంపై పూల మాల వేసి ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని వ్యక్తపరిచారు. చక్ర పాణి రెడ్డి తండ్రి సోమల మధుసూదన్ రెడ్డి తో పాటు వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. అతి చిన్న వయసులో చక్రపాణి రెడ్డి మరణించడం అత్యంత బాధాకరమని రెడ్యం ఆవేదన చెందారు. సోమల కుటుంబానికి కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ధైర్యాన్ని, స్థైర్యాన్ని, మనో నిబ్బరాన్ని ఇవ్వాలని ప్రార్థించినట్లు రెడ్యం తెలిపారు. ఈ కార్యక్రమంలో కేసీ కెనాల్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ ఇట్టెం శ్రీరాములయాదవ్, భూమాయ పల్లె మాజీ సర్పంచ్ కొంగాని రామాంజనేయులు యాదవ్, తెదేపా నేతలు తుమ్మలూరు సుబ్బారెడ్డి, దండు బోయిన నారాయణ యాదవ్, గంగల వెంకట్రామయ్య, గంతి రవిశంకర్ పెద్ద ఎత్తున గ్రామస్తులు, బంధువులు పాల్గొన్నారు.

# తొమ్మిది రోజులుగా నిరసనలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం దారుణం

**మైదుకూరు మేజర్‌న్యూస్ :** గౌరవ వేతనం మాకొద్దు, కనీస వేతనం 26,000 రు వేలు మాకు కావాలి అనే నినాదంతో రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 8వ తేదీ నుండి మండల కేంద్రాలలో అంగన్వాడీ కార్యకర్త ,ఆయాలు ఈ విధ రూపాలలో తొమ్మిది రోజులుగా నిరసనలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం స్పందించక పోవడం దారుణమని రైతు సేవా సమితి కడప జిల్లా అధ్యక్షులు ఏవి. రమణ అన్నారు. మైదుకూరులో జరుగుతున్న నిరసన కార్యక్రమం దగ్గరకు రైతు సేవా సమితి మైదుకూరు పట్టణ నాయకులు శ్రీనివాసులు, సుబ్బరాయుడుతో కలిసి వెళ్లి సమ్మెకు మద్దతుగా పాల్గొని మద్దతు తెలపడం జరిగింది. ఈ



సంద ర్భంగా రమణ మాట్లాడుతూ ఇప్పుడు ఉన్నటువంటి రూపాయి విలువ తో కుటు ంబ అవసరాల ధరలు పరిశీలిస్తే కనీస వేతనం కూడా లేకపోతే కుటుంబం గడపడం కష్టమని అంగన్వాడి కార్యకర్త, ఆయాలు అంగన్వాడి సెంటర్ పనినే కాదు ప్రభుత్వం ప్రకటించే వివిధ కార్యక్రమాల్లో కూడా పాల్గొనాల్సిన పరిస్థితి ఉందని ఇటువంటి పరిస్థితుల్లో కుటుంబ అవసరాల కోసం ఇతరత్రా ఉపాధి పనులు చేసే వీలులేదని కావున కచ్చితంగా కుటుంబం గడవాలంటే కనీస వేతనం తప్పనిసరి అని ఆయన అన్నారు. అంగన్వాడీలు కోరుతున్న ఈ క్రింది సమస్యలపై ప్రభుత్వం వెంటనే చర్చలు జరిపి వారి డిమాండ్ ను న్వరిష్కరించాలని ఆయనఅన్నారు. కార్యక్రమంలో రైతు నాయకులతో పాటు విద్యార్థి నాయకులు పొద్దుటూరుకి చెందిన గంజికుంట నాగరాజు గారు పాల్గొనడం జరిగింది.

# అంగన్వాడీలకు తెలంగాణ తరహా జీతాలు పెంచండి



అంగన్వాడి సెంటర్ల తాళాలు పగలగొట్టడం ప్రభుత్వానికి సిగ్గుచేటు

**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :**
పోరుమామిళ్లలో నిఅంబేద్కర్ విగ్రహంముందు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు యన్ భైరవ ప్రసాద్ అధ్యక్షతన జరుగుతున్న ఏపీ అంగన్వాడివర్కర్లు హెల్పర్లు ,మినీ అంగన్వాడీ వర్కర్ల సమ్మె ఎనో మి దోవరోజుకు చేరింది. ఈ కార్యక్రమానికి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బెల్లం మనోహర్ ముఖ్య అతిథిగా పాల్గొని, ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం దుర్మార్గంగా పరిపాలిస్తావుందని ఎనిమిది రోజులుగా అంగన్వాడీ కార్యకర్తలు సెంటర్లు మూసేసి రోడ్డుపైకి వచ్చి జీతాలు కోసం సమ్మె చేస్తాఉంటే ఈ ప్రభు త్వమునకు చీమకుట్టినట్టు కూడా లేదని వారన్నారు. జగన్మోహన్ రెడ్డి అంగన్వాడీల పట్ల కపట ప్రేమ చూపించి ఓట్లు వేయించుకొని గద్దెనెక్కారని, ఇప్పుడు అంగన్వాడీలు జీతాలు పెంచమని అడిగితే ఏమాత్రం పెంచకుండా దోబూచులాడుతూ వెనక్కి పంపడం సబబు కాదన్నారు. ప్రభుత్వం వెంటనే అంగన్వాడీ వర్కర్లని చర్చలు పిలిపించి వాళ్ళ న్యాయమైన కోరి కలను తీర్చాలని వారన్నారు అంగన్వాడి సెంటర్లను రౌడీయి జంగా గొడ్డలితో రాడ్లతో దబీగాలు పగలగొట్టి చేయడందుర్మార్గమన్నారు. జగన్మోహన్ రెడ్డి గెలవక ముందు ఒక మాట గెలిచినతరువాత ఒక మాట మాట్లాడడం సబాబు కాదన్నారు మూడు నెలల్లోపు ఓట్లుఉన్నాయిఈ ఓట్ల ముందల అంగన్వాడీ వర్కర్లకు తెలంగాణ తరహాలో జీతాలు పెంచాలని , పింఛన్ సౌకేరం కల్పించాలని రిటైర్మెంట్ బెనిఫిట్ కల్పిం చాలని ఈఎస్ఐ పిఎఫ్ కల్పించాలని పాత బకాయి లు వెంటనే చెల్లించాలని అంగన్వాడీ వర్కర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి వాళ్లకు న్యాయం చేయాలనివారుడిమాండ్ చేశారు .ఈకార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యురాలు ఓబులాపురం విజయమ్మఅంగన్వాడిప్రాజెక్టు కార్యదర్శి మేరీ వినోదా, దస్తగిరిమ్మ రేణుక విజయమ్మ జ్యోతిమ్మ రమాదేవి శ్రీదేవి లక్ష్మీదేవి, అంగన్వాడి వర్కర్లు హెల్పర్లు మినీ అంగన్వాడి వర్కర్లు సిఐటియు చిన్నయ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తాహసిల్దార్ ఆవరణంలో అంగన్వాడీల సమ్మె...

**ప్రొద్దుటూరు ప్రతినిధి మేజర్ న్యూస్ :**
సిఐటియు ఏఐటీయూసీ , అర్బన్ సెంటర్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తాహశిల్దార్ ఆవరణంలో అంగన్వాడీల సమ్మె మంగళవారానికి ఎనిమిదవ రోజుకు చేరుకుంది. ఈ విషయమై అంగన్వాడీ జిల్లా కార్యదర్శి లక్ష్మీదేవి మాట్లాడుతూ ప్రభుత్వం సమస్యలు పరిష్కరించకుండా మొండి వైఖరి అనుసరించడం మంచి పద్ధతి కాదని తెలిపారు. ఎన్నికల ముందు అధికారం కోసం అనేక రకాల అబద్ధాలు చెప్పి అంగన్వాడి వర్కర్లను పర్మినెంట్ చేస్తానన్న సీఎం జగన్ 26000 వేతనాలు ఇస్తామని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పిస్తానని చెప్పారని గుర్తు చేశారు. కానీ ప్రస్తుతం మాట మార్చి మెడమతిప్పి అంగన్వాడీలకు మొఖం చూపించకుండా రూమ్ లో కూర్చుని బయటికి రావడం లేదని విమర్శించారు. 8 రోజుల నుంచి మహిళలు రోడ్లెక్కి ఆందోళన చేస్తుం టే వారి సెంటర్ల కెళ్ళి వాలంటీర్లతో సచివాలయ సిబ్బందితో సెంటర్లు తాళాలు పగలగొట్టి సెంటర్లు నడుపుతామని చెప్ప డం సిగ్గుచేటన్నారు. ఈ ధర్నా



సాయంత్రం నాలుగు గంటల వరకు సాగింది. మం గళవారం మధ్యాహ్నం అన్నా క్యాంటీన్ ఆధ్వర్యంలో అంగన్వాడి మహి ళలకు కల్పించారు. ఈ కార్యక్ర మంలో సిఐటియు జిల్లా కార్యదర్శి సత్యనారాయణ సిఐటియు కార్యదర్శి విజయ్ కుమార్ ఏఐటిసి నాయకులు విజయమ్మ ఎ ఐ టి సి రాష్ట్ర నాయకులు మంజుల అంగన్వాడీలకు మద్దతుగా ఐద్వా జిల్లా ప్రధానకార్యదర్శిముంతాజ్ బేగంప్రొద్దుటూరు మహి ళాసంఘంకార్యదర్శి వెంకట సుబ్బమ్మ రాములమ్మ లక్ష్మీదేవి ప్రగతిశీల కార్మిక సంఘంనాయకులుశీను, హరిత నాగేంద్ర యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి రవీం ద్రుడు ఎస్టియు నాయకులు రషీద్‌ఖాన్ టీచరు గంగ రాజుఉపాధ్యాయ సంఘం నా యకుడు వంటేరు శ్రీనివా సులరెడ్డి ఎస్ఎఫ్ఐ దేవిద్రాజు టిడిపి నాయకులు హరిత మౌనిక మద్దతు తెలిపారు అంగన్వాడీకార్యదర్శి సుబ్బలక్ష్మి నాగలక్ష్మి రాజి నిర్మల సునీత పద్మ సుబ్బలక్షు మ్మ యూనియన్ కార్యదర్శి సాల్మన్ అంగన్వాడీ వర్కర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వంటావార్పుతో వినూత్న నిరసన చేపట్టిన అంగన్వాడి కార్యకర్తలు





**మైదుకూరు మేజర్‌న్యూస్ :** అంగన్వాడీలకు కనీస వేతనం అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, పెన్షన్ సౌకర్యం కల్పించాలని ఎన్నికల ముందు జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు జరపాలని రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడిలు నిర్వహిస్తున్న సమ్మె ఎనిమిదవ రోజుకు చేరుకుంది. ఈ నేపథ్యంలో మైదుకూరుపట్టణంలో సిఐటియు, ఏఐటియుసి ఐఎఫ్ టియు, అనుబంధ సంఘాల అంగన్వాడి కార్యకర్తలు స్థానిక అంబేద్కర్ విగ్రహం దగ్గర పంట వార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా రోడ్డు మీదే భోజనాలు వండ్డీ, రోడ్డు మీదనే బొంచేశారు, ఈ సందర్భంగా అంగన్వాడి నాయకురాల్లు చెన్నమ్మ, గంగాదేవి,ధనలక్ష్మి,భారతి, మాట్లాడుతూ 8, రోజులుగా సమ్మె చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి కనికరం లేదని పైగా ఎమ్మెల్యే మంత్రులతో దుర్బాష లాడిస్తున్నరని వారు ఆవేదన వ్యక్తం చేశారు, కొత్తగా మేమేం గుంతమ్మ కోరికలు కోరడం లేదని ఎన్నికల ముందు జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయమంటే అమలు చేయకుండా ఇబ్బందులు పెట్టడం తగదని వారన్నారు,దేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు తీర్పును గౌరవించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానికి లేదా అని వారు ప్రశ్నించారు, సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి 26వేల రూపాయల కనీస వేతనం



అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు,ప్రస్తుత ప్రభుత్వంలో గతం కంటే అనేక రకాల పని భారం పెరిగిందని పని ఒత్తిడి తీవ్రతం అయిందని పనికి తగిన వేతనం ఇవ్వకుండఅంగన్వాడీల చేత వెట్టి చాకిరీచేయించు కుంటు న్నారని వారు విమర్శించారు, తక్షణం జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు జరపాలని శాంతియుతంగా సమ్మె చేస్తున్న అంగన్వాడీల పట్ల రాష్ట్ర ప్రభుత్వం దురుసుగా వ్యవహారించడం మానుకోవాలని తమ న్యాయమైన కోర్కెలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమానికి మద్దతుగా సిపిఎం మండల కార్యదర్శిషరీఫ్,ఏఐటీయూసీ నియోజకవర్గ నాయకులుశివరాం,సిఐటియుమండలనాయకులు జహంగీర్ భాష, సిపిఎం నాయకులు బాలరాజు, థామస్, సుధాకర్, రవి, అంగన్వాడి నాయకురాల్లు లక్ష్మీదేవి, శోబా,రిజ్వాన,.రామతులసి, మైదుకూరు కాజీపేట మండలాల అంగనవాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంగన్వాడీల దీక్షకు మద్దతు పలికిన ఒంటేరు



**ప్రొద్దుటూరు ,మేజర్‌న్యూస్ :** గత 8 రోజులుగా ప్రొద్దుటూరు పట్టణంలో జరుగుతున్న అంగన్వాడీల దీక్షకు మంగళవారం ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసులరెడ్డి విశ్రాంత వ్యాయామ అధ్యాపకులు కోటా ఓబుళరెడ్డితో కలిసి మంగళవారం మద్దతు తెలిపారు. ఈసందర్భంగాఆయనమాట్లాడుతూ8రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీల దీక్ష చేస్తున్నా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తని విధంగా వ్యవహరించడం సిగ్గుచేటని విమర్శించారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి అంగన్వాడీల న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

# వివాహ రిసెప్షన్ వేడుకల్లో సివిల్ సప్లైస్ డైరెక్టర్ గంగాధర్ రెడ్డి



**పులివెందుల మేజర్ న్యూస్ :** పులివెందుల పట్టణ పరిధిలోని కదిరి రోడ్డు సమీపంలో ఉన్నటువంటి విజయ గార్డెన్ ఫంక్షన్ హాల్ జరిగినటువంటి వివాహ రిసెప్షన్ వేడుకల్లో ముఖ్యఅతిథిగా ఏపీ సివిల్ సప్లై డైరెక్టర్ గంగాధర్ రెడ్డి హాజరయ్యారు. వాటిలో భాగంగా మంగళవారంమెడికల్ షాప్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కీ. శే. శేషారెడ్డి సోదరుడు రఘునాథ్ రెడ్డి కుమారుని వివాహ రిసెప్షన్ లో సివిల్ సప్లై డైరెక్టర్ గంగాధర్ రెడ్డి, జె. సి. ఎస్ ఇంచార్జి చంద్రమౌళి, నాగరాజు, సంపత్, శ్రీరాములు, శీనులు హాజరై వధూవరులను నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆశీర్వచనాలు అందించారు. అనంతరం ఏర్పాటు చేసినటువంటివిందులో పాల్గొన్నారు.కార్యక్రమంలో వైకాపా నాయకులు స్నేహితులు సన్నిహితులు, శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

# రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయండి

రక్తదానం చేద్దాం.. మరొకరి ప్రాణం కాపాడుదాం - మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్



**పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ :** పులివెందుల పట్టణంలో జరగబోవు రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ డిసెంబర్ 21 రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన పురస్కరించుకొని భాకరాపురంలోని జగన్ క్యాంపు కార్యాలయం సమీపంలో ఉన్న ఆడిటోరియంలో భారీ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ రక్తదాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీ అవినాష్ రెడ్డి ,వైయస్ మనోహర్ రెడ్డి, వైయస్ మదన్ మోహన్ రెడ్డి, హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. పులివెందుల నియోజకవర్గం లోని వైకాపా నాయకులు కార్యకర్తలు అభిమానులు తరలివచ్చి రక్తదానశిబిరాన్నివిజయవంతం చేయాలన్నారు. అలాగే పట్టణంలోని కౌన్సిలర్లు, వాలంటీర్లు సచివాలయ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది కూడా పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. రక్తదానం చేయడంమరొకరికిప్రాణదానం చేయడం అన్నారు.

# నేడు పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ మేళా

**ప్రొద్దుటూరు ప్రతినిధి మేజర్ న్యూస్ :** స్థానిక పట్టణంలో పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ మేళాను స్థానిక హెడ్ పోస్టాఫీసు నందు నిర్వహిస్తున్నట్లు డివిజన్ తపాలా సూపరింటెండెంట్ కిరణ్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఏదైనా ప్రభుత్వ, ప్రైవేట్ వ్యక్తులు,వ్యాపారులు,తదితరులు పాలసీ చేయడానికి అర్హులని వివరించారు.వివరాలకు దగ్గర లోని పోస్ట్ ఆఫీస్‌ను లేదా పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ డెవలప్మెంట్ ఆఫీసర్ సత్య నారాయణను 8498977463 సంప్రదించాలని తెలిపారు.

# మొరం, మట్టి తోలకం విషయంలో రెండు నాలుకల ధోరణి ప్రదర్శిస్తున్న రెవెన్యూ డివిజనల్ అధికారి-సిపిఐ విమర్శ

**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** గోపవరం మండలం లోని నిబంధనలకు విరుద్ధంగా చెరువు మట్టిని తరలించడానికి ఎలా అనుమతులు ఇచ్చారో రెవిన్యూ అధికారులు సమాధానం చెప్పాలితమ తాత్కాలిక ప్రయోజనాల కోసం భవిష్యత్తు ప్రయోజనాలను కాలరాయడం రెవెన్యూ అధికారుల ధనదాహార్తికి నిదర్శనం-సిపిఐ ఘాటు విమర్శతమ సొంత ప్రయోజనాల కోసం భవిష్యత్తు ప్రయో జనాలను కాలరాస్తూ ఏకపక్షంగా నిబంధనలకు విరుద్ధంగా చెరువులలోని మట్టిని తరలించడానికి రెవెన్యూ అధికారులు అనుమతులు ఇవ్వడం అప్రజాస్వామ్యకం, అన్యాయం , నిబంధనలకు మించి మట్టి తోలకానికి అనుమతులు ఎలా ఇచ్చారని, ఇందులో ఎన్ని లక్షలు చేతులు మారాయో సమాధానం చెప్పాలని, ఈ మట్టి తోలకాల అనుమతుల విషయంలో జరిగిన లావాదేవీలపై శ్వేత పత్రం విడుదల చేయాలనిఅని భారత కమ్యూ నిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్, నియోజకవర్గ సహాయ కార్యదర్శి చంద్రమోహన్ రాజులు డిమాండ్ చేశారు. భారత్ కమ్యూనిస్టు పార్టీ సిపిఐ గోపవరం మండల సమితి ఆధ్వర్యంలో గోపవరం మండలం గోపవరం గ్రామపంచాయతీ భూమి రెడ్డిపల్లి చెరువులో జరుగుతున్న అక్రమ మట్టి తవ్వకాలను తమ బృందంతో కలిసి వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వీరశేఖర్, చంద్రమోహన్ రాజులు మాట్లాడుతూ ఒక చెరువు లోని మట్టిని తరలించాలంటే సంబంధిత చెరువు పరిధిలోని కాలుగట్ల అభివృద్ధి కోసం లేకపోతే చెరువు అభివృద్ధి కోసం తరలించాలని అందుకు స్పష్టమైన నీటిపారుదల శాఖ చెరువు అభివృద్ధి కమిటీ అనుమతులు



ఉండాలని అవి కూడా చట్టం ప్రకారం సంబంధిత చదువుకున్న నీటిపారుదల తూముల సరిసమాన స్థాయిలోఉండేలా చూడా లని అలా కాకుండా ఇస్టారాజ్యాంగ భవిష్యత్తులో రైతులకు ఇబ్బంది కలిగించే విధంగా చెరువులలో పూడిక తీయకూడదని స్పష్టమైన ఆదేశాలు ఉన్నప్పటికీ ప్రస్తుత రెవెన్యూ డివిజనల్ అధికారి ఏకపక్షంగా అనుమతులు ఇవ్వడంలో ఆంతర్యం ఏంటని వారు ఘాటుగా ప్రశ్నించారు. ఇప్పటికే భూమిరెడ్డి పల్లె చెరువులు తూముల సమాన స్థాయిని మించి 15 అడుగుల లోతు తీసి మట్టిని తరలిస్తున్నారని, భవిష్యత్తులో రైతులకు తూములు ద్వారా నీరు అందాలంటే ఈ మొత్తం గుంతలు నిండిన తర్వాతే పంటలకు నీరు అందాల్సిన దుస్థితి ఏర్పడుతున్నదని అలాగే చుట్టుపక్కల గ్రామాలకు సంబంధించిన పిల్లలు ఈత కోసం వెళితే ఇలాంటి గుంతల్లో పడి మృతి చెందే అవకాశం ఉన్నదని ఇప్పటికే అనేక ప్రమాదాలు జరిగి ఉన్నాయని అలాంటి సందర్భంలో తమ స్వలాభమే ధ్యేయంగా అనుమతులు ఎలా ఇచ్చారని దీనికి సమాధానం చెప్పాలని వారు డిమాండ్ చేశారు. బద్వేల్ రెవెన్యూ డివిజన్ పరిధిలోని పేదలు తమ ఇంటి నిర్మాణంలో భాగంగా ఒక్క ట్రిప్పు మరం,మట్టితోలించు కోవాల ంటే రెవెన్యూ అధికారుల అనుమతిని తప్పనిసరిగా చేసి అనేక ఇబ్బందులు పెడుతున్న సంబంధిత రెవెన్యూ అధికారులు నేడు నేషనల్ హైవేకి మట్టిని అక్రమంగా తరలించడానికి ఎలా అనుమతులు ఇచ్చారు సమాధానం చెప్పాలి. ఇది ఇలాగే కొనసాగితే భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ చూస్తూ ఊరుకోదని ఈ రెవిన్యూ అధికారుల బాధితులందరినీ కూడదీసి పెద్ద ఎత్తున ఉద్యమాలకు శ్రీకారం చుడుతుందనివారుహెచ్చరించారు. ఈ కార్యక్రమంలోసిపిఐజిల్లాసమితి సభ్యులు పడిగే వెంకటరమణగోపవరంమండలకార్యదర్శి గూడూరు పెంచలయ్య, మండల నాయకులు ఖాదర్ బాషా, ఆకా చంద్రశేఖర్, పెంచలయ్య నాయకులు పాల్గొన్నారు

# యువ గళం ఫంక్షన్‌లో పంతగాని ఆటా,పాట

**రైల్వే కోడూరు మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం కార్యక్రమం చివరి రోజున రైల్వే కోడూరు తెలుగుదేశం నాయకులు, రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్, తనకంటూ ఒక ప్రత్యేకతను సంపాదించి, బుధవారంవిజయనగరంలోని భోగాపురం తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తున్న ఫంక్షన్ నందు పంతగాని నరసింహ ప్రసాద్ చక్కటి సంగీతంతో కూడిన పలు రకాల తెలుగుదేశం పార్టీకి సంబంధించిన సాంస్కృతిక విభాగపు ప్రత్యేక కార్యక్రమాల ను నిర్వహించనున్నట్లు పంతగాని నరసింహ ప్రసాద్ అనుచరులు వెల్లడించారు. జయహో చంద్రబాబు, జయహో నారా లోకేష్అనే నినాదంతో పాటలను హోరెత్తించనున్నారని వారు తెలిపారు.



# పండిత్ రాంప్రసాద్ బిస్మిల్ అష్ఫాఖుల్లా ఖాన్ పోరాటం మరువలేనిది



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్ :** పండిత్ రాంప్రసాద్ బిస్మిల్ అష్ఫాఖుల్లా ఖాన్ పోరాటం మరువలేనిదని ఇన్సాఫ్ జిల్లా కార్యదర్శి షరీఫ్, మన ప్రజా సేవా సమితి వ్యవస్థాపకులు అధ్యక్షులు అయూబ్ ఖాన్, యం పి జె రాష్ట్ర అధ్యక్షులు సలీం తెలిపారు. మంగళవారం అష్ఫాఖుల్లా ఖాన్, రాంప్రసాద్ బిస్మిల్ ల 96 వ వర్ధంతి సందర్భంగా స్థానిక ప్రెస్ క్లబ్ వారి చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ మాతృభూమి విముక్తి కోసం ప్రాణాలను తృణప్రాయంగా భావించి బ్రిటిష్ వలస పాలకులపై విప్లవించి అమరులైన యోధాగ్రేసులలో ఒకరు అష్ఫాఖుల్లాఖాన్ అన్నారు. ప్రజాస్వామిక సిద్ధాంతం పట్ల గౌరవంగల ఆయన సహచరుల మెజారిటీ నిర్ణయానికి సమ్మతి తెలిపారని, ఆ పథకం ప్రకారంగా 1925 ఆగష్టు 9న కాకోరి గ్రామం మీదుగా వెళ్ళే రైలులో తరలిస్తున్న ప్రభుత్వ ఖజానాను పది మంది సభ్యుల గల విప్లవకారుల దళం సాహసోపేతంగా కైవసం చేసుకుందని, ఆ సంఘటనతో ఒక్కసారిగా ఖంగుతిన్న బ్రిటీష్ ప్రభుత్వం అష్ఫాఖ్ ఊహించినట్టే విప్లవకారుల మీద విరుచుకపడటంతో అష్ఫాఖుల్లాతో పాటుగా ఆర్మీ సభ్యులంతా అజ్ఞాతంలోకి వెళ్ళిపోయారని, అష్ఫాఖుల్లా మాత్రం ఏడాదిపాటు అజ్ఞాత జీవితం గడిపిన పిదప స్వగ్రామానికి చెందిన ఒక మిత్రద్రోహి కారణంగా ఢిల్లీలో అరెస్టయ్యారని, ఆయనకు పలు ఆశలు చూపి, మత మనోభావాలను కూడా రెచ్చగొట్టి లొంగదీసుకోటానికి ప్రభుత్వం విఫల ప్రయత్నాలు చేసిందని, చివరకు కాకోరి రైలు సంఘటన విచారణ ప్రారంభమ్కొందని, ఆ సమయంలో ఆర్మీ నాయకుడు రాంప్రసాద్ బిస్మిల్‌ను శిక్ష నుండి తప్పించేందుకు కాకోరి రైలు సంఘటనకు తాను మాత్రమే పూర్తి బాధ్యుడనంటూ తన న్యాయవాది సలహాకు భిన్నంగా ఉన్నత న్యాయస్థానానికి అష్ఫాఖ్ రాతపూర్వకంగా తెలుపుకున్నారని వివరించారు. చివరకు ఆయనతోపాటు సహచర మిత్రులకు కూడా కోర్టు ఉరిశిక్షలు విధిస్తూ తీర్పునిచ్చింది. మాతృభూమి కోసం ప్రాణాలర్పించటం మహాద్భాగ్యమని ప్రకటించిన అష్ఫాఖ్‌ను 1927 డిసెంబరు 19న ఫైజాబాదు జైలులో ఉరితీశారని తెలిపారు. ఈ సందర్భంగా 'నా మాతృభూమి సర్వదా భోగభాగ్యాలతో విలసిల్లాలి. నా హిందూస్థాన్‌కు స్వేచ్ఛ లభిస్తుంది చూడండని, చాలా త్వరగా బానిసత్వపు సంకెళ్లు తెగిపోతాయి' అని ఎంతో ఆత్మవిశ్వాసంతో దేశ భవిష్యత్తును ప్రకటించిన అష్ఫాఖుల్లా ఖాన్ ఉరితాడును సంతోషంగా స్వీకరిస్తూ, తన వందేళ్ళ జీవితాన్ని 27 ఏళ్ళకే ముగించుకుని తరలి వెళ్ళిపోయారని వారన్నారు. నేడు దేశంలో బి జే పి,ప్రభుత్వం కులాల మధ్య ప్రాంతాల మధ్య తినే తిండిమీద కట్టుకునే బట్టమీద ఆంక్షలు విధిస్తు పరిపాలన సాగిస్తుందని, ఈ తరునంలో కుల మతాలకు అతీతంగా సోదరభావంతో వుండాలని దేశ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మాలిక్, బాదుల్లా, బాష, మహమ్మద్, ప్రసాద్ మస్తాన్ లు పాల్గొన్నారు.

# విద్యుత్ వినియోగదారుల సమస్యలు పరిష్కారం కోసం మైదుకూరు డివిజన్‌లో ప్రత్యేక సమావేశం

కాశినాయన మేజర్ న్యూస్ : విద్యుత్ వినియోగదారుల సమస్యలు పరిష్కారం కోసం మైదుకూరు డివిజన్ నందు ప్రత్యేక విద్యుత్ అదాలత్ 20-12-2023 వ తేది అనగా బుధవారము ఉదయం 11:30 నుండి మధ్యాహ్నము1:30 వరకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారి కార్యాలయము మైదుకూరు లోలి నిర్వహించబడుతున్నది. ప్రత్యేక విద్యుత్ అదాలత్ ను చైర్ పర్సన్: శ్రీ.వి. శ్రీనివాస ఆంజనేయ మూర్తి ఆర్థిక సభ్యులు: శ్రీ కె. రామ మోహన్ రావు ,సాంకేతిక సభ్యులు: శ్రీ ఎస్. ఎల్. అంజనీ కుమార్ స్వతంత్ర సభ్యులు జి. ఈశ్వరమ్మ నిర్వహిస్తారు. ఈ అదాలత్ లో మైదు కూరు డివిజన్ పరిధిలో ఉన్నటువంటి లిమైదుకూరు, దువ్వూరు, వనిపెంట, చాపాడు, కాజీపేట, బద్వేల్, గోపవరము, అట్లూరు, బ్రహ్మంగారిమఠం, పోరుమామిళ్ల, కలసపాడు, బి కోడూరు, కాశి నాయన కులి సంబంధించిన విద్యుత్ వినియోగదారులు పాల్గొనవచ్చు. ఈ కార్యక్రమంలో విద్యుత్ వినియోగదారులు వారి యొక్క పరిష్కారం కాని సమస్యలు రాతపూర్వక ఫిర్యాదు ద్వారా తెలియపరచిలి వారి సమస్యలను పరిష్కరించుకోవలసినదిగా కోరడమైనది.

# సమస్యల పరిష్కారానికి అంగన్వాడీలు రోడ్డెక్కడం బాధాకరం

## - బిసి హక్కుల పోరాట సమితి అధ్యక్షులు బోడెం రాజశేఖర్



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం మహిళలు రోడ్డెక్కడం బాధాకరమని,దీనిపై ప్రభుత్వం వెంటనే స్పందించి అంగన్వాడిల సమ్మెకు ముగింపు పలికేలా చర్యలు చేపట్టాలని బిసి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు బోడెం రాజశేఖర్ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక ఐసిడియస్ కార్యాలయం నందు 8వ రోజు మదనపల్లి యూనిట్ అంగన్వాడివర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో వంటా వార్పు కార్యక్రమం ద్వారా నిరసన తెలి పారు. ఈ నిరసన కార్యక్రమానికి బిసి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు బోడెం రాజశేఖర్ సంఘీభావం తెలిపారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ మానవజన్మకు కారకులైన మహిళల సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం వారిని రోడ్డు ఎక్కేలా చేయడం దురదృష్టకరమని వెంటనే వారి సమస్యను పరిష్కరించకపోతే అందుకు ప్రభుత్వం మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఉద్యోగ భద్రత లేకుండా నాలుగు శతాబ్దాలకుపైగా గర్భిణీలకు, బాలింతలకు,చిన్న పిల్లలకు సేవలు అందిస్తున్న అంగన్వాడీలకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్వాడీ లందరికీ గ్రాట్యూటి అమలు చేయా లని,తెలంగాణ కన్నా మెరుగైన వేతనాలు చెల్లిం చాలని,మినీ వర్కర్లకు పదోన్నతులు ఇవ్వాలని, పెండింగులో వున్న సెంటర్ అద్దెలు,టీఏ బిల్లులు, ఇతర బకాయిలు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిసి హక్కుల పోరాట సమితి నాయకులు రామ లింగయ్య,శేఖర్ నాయుడు,రెడ్డప్ప,కమ్మలూరి అనుమల్ భాష,ఇనయ్ తుల్లా,బాషా, రామకృష్ణ, నారాయణ స్వామి, గురుమూర్తి,ముని శంకర్, నాగేంద్ర, చంద్రయ్య శ్రీనివాసులు పాల్గొన్నారు.

# మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో జరిగిన పంట నష్టాన్ని పగడ్బందీగా నమోదు చేయాలి

## - ఈక్రాప్ పంట నమోదు గడువులోగా పూర్తి చేయాలి - జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్




**అన్నమయ్య బ్యూరో,మేజర్ న్యూస్ :** జిల్లాలో మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో జరిగిన పంట నష్టాన్ని పగడ్బందీగా నమోదు చేయాలని జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి అధికారులకు సూచించారు. మంగళవారం కలెక్టరేట్లోని స్పందన హాల్లో జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి అధ్యక్షతన జిల్లా వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ సలహా మండల చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి మాట్లాడుతూ మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో అన్నమయ్య జిల్లాలో చాలావరకు అరటి, వేరుశనగ పంటలు దెబ్బతిన్నాయని దెబ్బతిన్న పంటల వివరాలు పగడ్బందీగా నమోదు చేయాలన్నారు. రైతు భరోసా కేంద్రాలలో సిబ్బంది రైతులకు అందుబాటులో ఉండి వారికి కావలసిన ఎరువులు విత్తనాలు సకాలంలో అందజేయాలన్నారు. జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్ మాట్లాడుతూ రబీ 2023- 24 సంవత్సరానికి సంబంధించి ఈక్రాప్ బుకింగ్ నిర్దేశించిన గడువు లోపల పూర్తి చేయాలన్నారు. తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న పంటల వివరాలు పకడ్బందీగా నమోదు చేసి అందుకు సంబంధించిన జాబితాపై సామాజిక తనిఖీనిర్వహించిఆరిపోర్టును వెంటనే ఉన్నతాధికారులకు పంపాలన్నారు. జిల్లాలో ప్రస్తుతం 16144 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయని ఇప్పటివరకు 10550 మెట్రిక్ టన్నుల ఎరువులు రైతులకు ఇవ్వడం జరిగిందని ఎక్కడ ఎరువుల కొరత లేదన్నారు. వ్యవసాయ అధికారులు రైతులకు అందుబాటులో ఉండి ఆధునిక వ్యవసాయ పద్ధతులపై వారికి అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జెడి చంద్ర నాయక్, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు రవిరాజు, పశుసంవర్ధక శాఖ జెడి గుణశేఖర్ పిళ్లై, వివిధ శాఖల జిల్లా అధికారులు, వ్యవసాయ అధికారులు, తదితరులు పాల్గొన్నారు



# అన్నం పరబ్రహ్మ స్వరూపం

## భోజనాలను పరిశీలించిన చైర్మన్ వరప్రసాద్



**పులివెందుల మేజర్ న్యూస్ :** పులివెందుల పట్టణ పరిధిలో బిఎస్ఎన్ఎల్ ఆఫీస్ ఎదురుగా ప్రతినిత్యం పది రూపాయలకే భోజనాలు అందిస్తున్న కార్యక్రమాలను మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ మాట్లాడుతూ గత కొద్ది సంవత్సరాలుగా పేదలకు కడుపునిండా ఒక పూట అన్నం పెట్టాలన్న సంకల్పంతో పది రూపాయలకే భోజనాన్ని అందించడం జరుగుతుందని, అన్నం పరబ్రహ్మ స్వరూపం అని, అన్నం లేనిది ఏ ప్రాణి జీవించలేదని అన్నం ఎటువంటి లోటు లేకుండా దొరకడం అంటే సాక్షాత్తు అన్నపూర్ణ అమ్మవారి అనుగ్రహం ఉంటేనే ఏ పూటకాపూట కడుపు నింపుకోగలమని, ఎంపీ అవినాష్ రెడ్డి మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి సహకారాలతో నిత్యం పది రూపాయలకు భోజన సౌకర్యాలను కల్పించడం మిక్కిలి సంతోషాన్నిస్తోందన్నారు.

# మహిళకు రక్తదానం

## మానవత్వం చాటుకున్న శ్రీ వెంకటలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్..



**కడప మేజర్ న్యూస్ :** ఆపద అంటే ఆదుకోవడమే మా లక్ష్యం అంటున్న శ్రీ వెంకటలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కూన ఈశ్వర్ రెడ్డి, కాజీపేట మండలం కొత్త నెల్లూరు గ్రామానికి చెందిన మహిళ శ్రీదేవికి రక్తం తక్కువ కావడంతో తులసిమ్మ హాస్పిటల్ లో చేర్పించడం జరిగింది, ఆమెకి రక్తం కావాలని శ్రీ వెంకటలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ వారిని సంప్ర దించడంతో చైర్మన్ కూన ఈశ్వర్ రెడ్డి వెంటనే స్పందించి, ఆమెకు రక్తం ఇప్పించడం జరిగింది, మా ట్రస్టు ద్వారా ఇలాంటి మంచి కార్యక్ర మాలకు అడుగులు వేయడం మేము చాలా సంతోషకరంగా భావిస్తున్నా మని తెలిపారు, సేవ మా లక్ష్యం సేవా దృక్పథంతో అందరికీ మంచి కార్యక్రమాలకు అందుబాటులో ఉంటామని సేవా భావంతో కార్యక్రమాలు చేస్తున్నామని అన్నారు, చెప్పిన వెంటనే మహిళకు రక్తదానం చేయడానికి వచ్చిన ట్రస్ట్ సభ్యులు అమర్నాద్ రెడ్డి కి అభినందనీయమని తెలిపారు..

# ప్రేయసి మోసం చేసిందని పెట్రోల్ పోసుకున్న ప్రియుడు..

## - 90% కాలిపోయి ప్రాణాపాయస్థితికి చేరుకున్న బాధితుడు..
## - ములకలచెరువు మండలం, సవడ సముద్రం చెట్లవారిపల్లిలో ఘటన...



**మదనపల్లి క్రైమ్ మేజర్‌న్యూస్ :** ప్రేయసి మోసం చేసిందని ఓ యువకుడు ఒంటిపై పెట్రోల్ పోసుకొని నిప్పు అంటించుకుని ఆత్మహత్యకు ప్రయత్నించిన ఘటన ములకలచెరువు మండలంలో మంగళవారం జరిగింది. బాధితుడి కుటుంబీకులు, ఆస్పత్రి ఔట్ పోస్టు పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా వున్నాయి.. మండలంలోని చౌడసముద్రము పంచాయితీ, చెట్లవారిపల్లికి చెందిన శీనప్ప కుమారుడు వి.సోమశేఖర్ అలియాస్ సోము (24) ఓ అమ్మాయిని ప్రేమించాడు. పెళ్లికి ఆమె నిరాకరించి మరో యువకుని మాయలో పడింది. ఈ విషయం తెలుసుకున్న సోమ శేఖర్ తీవ్ర మనస్థాపంతో మనోవేదనకు గురైయ్యాడు. దీంతో జీవితం పై విరక్తి చెంది ఇంట్లో వున్న పెట్రోల్ ఒంటిపై పోసుకుని నిప్పు అంటించు కుని ఆత్మ హత్యా యత్నంకు పాల్పడ్డాడు. కుటుంబీకులు గమనించి బాధితున్ని చికిత్స కోసం వెంటనే 108లో అతడిని మదనపల్లె జిల్లా ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు అతన్ని పరీక్షించి మెరుగైన వైద్య చికిత్సలు అందించారు. అయినా అతని ఆరోగ్యం కుదుట పడకపోవడంతో తిరుపతి రుయా ఆస్పత్రికి వెళ్లాలని డాక్టర్లు సూచించారు. ఘటనపై మొలకలచెరువు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు